RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి:12 || సంచిక: 65 || గుంటూరు || సోమవారం,జూలై 07, 2025 || VOODAYAM Telugu Daily || వెల: రూ. 1.00 || పేజీలు: 12



## శ్రీకాకుళం జిల్లాలకు జీవనాధారం తోటపల్లి ప్రాజెక్టు

అమరావతి: వివాదం ఉన్న జంఝావతి ప్రాజెక్టుపై ఒడిశాతో చర్చించామని ఎపి మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలకు జీవనాధారం తోటపల్లి ప్రాజెక్టు అని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ..తోటపల్లి కాలువల మరమ్మతులకు ప్రభుత్వం రూ. 67 లక్షలు ఇచ్చిందని, కొఠియా సమస్యలపై ఒడిశాతో మాట్లాడేందుకు సిఎం చంద్రబాబు నాయుడు అంగికరించారని తెలియజేశారు. కొమరాడలోని పూర్ణపాడు వంతెన పనులు పూర్తి చేస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్..చంద్రబాబు నాయుడు అని సంధ్యారాణి కొనియాడారు.

## ఏపీ విద్యార్థులకు గుడ్ న్యూస్..

విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. విద్యారంగం బలోపేతానికి అనేక చర్యలు చేపడుతున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. 2024 ఎన్నికల సమయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చింది. ఈ హామీల అమల్లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం పథకం అమలు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే తల్లికి వందనం పథకం ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.13000 అందజేశారు. ఈ సొమ్మును విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమచేశారు. అలాగే పాఠశాలలు తెరుచుకున్న తొలిరోజే.. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను ఏపీ ప్రభుత్వం అందజేసింది. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కూడా సన్నబియ్యంతో అమలు చేస్తున్నారు.తాజాగా విద్యార్థుల కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రవాణా భత్యం చెల్లించాలని నిర్ణయించింది. దూరప్రాంతాల నుంచి గవర్నమెంట్ స్కూళ్లకు వచ్చే విద్యార్థులకు రవాణా భత్యం చెల్లించనున్నారు. స్కూలుకు రావాలంటే రవాణా ఖర్చులు విద్యార్థులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 అందించనున్నారు. ఈ మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి చొప్పున రూ.1800 అందిస్తారు. గతంలో ఏడాదికి ఒక్కసారి అందించేవారు. అయితే ఈ విధానంపై ఫిర్యాదులు రావటంతో ప్రస్తుతం మూడు నెలలకు ఒకసారి రవాణా భత్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రవాణా భత్యానికి అర్హతలు ఇవే..మరోవైపు విద్యార్థులు రవాణా భత్యం పొందడానికి ప్రభుత్వం అనేక అర్హతలు నిర్దేశించింది. ఇంటికి, ప్రభుత్వ పాఠశాలకు కనీసం కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్న ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు రవాణా భత్యం అందిస్తారు. అలాగే 6, 7,8వ తరగతి విద్యార్థులు ఈ రవాణా భత్యం పొందాలంటే స్కూలుకు, వారి ఇంటికి కనీసం 3 కి.మీ కంటే ఎక్కువ దూరం ఉండాలి. ఈ విద్యార్థులకు నెలకు రూ.600 చొప్పున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా భత్యం అందజేస్తుంది.మరోవైపు ఇంటికి స్కూలు దూరంగా ఉంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తుంటారు. లేదా తల్లిదండ్రులు తమ వాహనాలలో పిల్లలను పాఠశాల వద్ద దింపాల్సి ఉంటుంది. ఈ రెండూ కూడా మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భారమే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మూడు నెలలకోసారి రవాణా భత్యం చెల్లించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# హైదరాబాద్‌లోని ఆ బోర్డును ఏపీకి తరలించండి.

తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు చంద్రబాబు లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. 2006లో హైదరాబాద్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి.. మత్స్య అభివృద్ధి కార్యకాలాపాలకు అవకాశం ఇచ్చారని చంద్రబాబు లేఖలో వివరించారు. అయితే ఇప్పుడు ఈ బోర్డును ఏపీ రాజధాని అమరావతికి తరలించాలని చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలన్న చంద్రబాబు.. అందుకు గల కారణాలను లేఖలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ.. ఆక్వా, మత్స్య ఉత్పత్తులలో ఏపీదే కీలకమైన వాటా అని చంద్రబాబు వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలని చంద్రబాబు కోరారు. దేశ ఆక్వారంగానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తోందని.. ఏపీలో సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏపీలో రొయ్యల పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చంద్రబాబు లేఖలో వివరించారు. మొత్తంగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏపీలో ఏర్పాటు చేయడానికి అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.కేంద్ర మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు రాసిన లేఖలో చంద్రబాబు కొన్ని లెక్కలు కూడా ప్రస్తావించారు. దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 29.1 శాతం ఉందని చంద్రబాబు కేంద్ర మంత్రికి




వివరించారు. అలాగే మత్స్య రంగం ద్వారా ఏపీలోని 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారతదేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీ వాటా 32 శాతంగా ఉందని... దీని విలువ రూ.19,420 కోట్లుగా వివరించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని.. మత్స్య అభివృద్ధి సంస్థలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో చంద్రబాబు వివరించారు.

సీఎం కారులో.. సీఎంతో కలిసి.. దళితుడి ప్రయాణం

మరోవైపు ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా సాగుకు కేంద్రంగా ఉన్నా, పరిశోధన కేంద్రం, సాంకేతిక నిపుణులు లేరని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు అవకాశం లేకుండా పోయిందని.. ఈ నేపథ్యంలో ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు చంద్రబాబు లేఖ రాశారు. వంకం వెంకటరమణ సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నారు. ఇక్కడ క్రీడావార్తలతో పాటు జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తాజా వార్తలు, ప్రత్యేక కథనాలు అందిస్తుంటారు. ఆయనకు జర్నలిజంలో 6 సంవత్సరాల అనుభవం ఉంది. గతంలో ప్రముఖ మీడియా సంస్థల్లో స్పోర్ట్స్, పొలిటికల్ న్యూస్, ఇతర రంగాలకు సంబంధించి వార్తలు రాశారు....

ఉదయం పూట మూత్రం ముదురు పసుపు రంగులో ఎందుకుంటుందో తెలుసా? ఎప్పుడు ఆందోళన చెందాలంటేమరోవైపు ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా సాగుకు కేంద్రంగా ఉన్నా, పరిశోధన కేంద్రం, సాంకేతిక నిపుణులు లేరని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు అవకాశం లేకుండా పోయిందని.. ఈ నేపథ్యంలో ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు చంద్రబాబు లేఖ రాశారు.

## ఏపీలో ఆ సామాజికవర్గానికి శుభవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.'నగరాలు' లేదా నాగరాలు సామాజికవర్గానికి బీసీ – డి కింద కులధ్రువీకరణ పత్రాలు అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో జారీ చేస్తుండగా.. మరికొన్నిచోట్ల ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. నాగరాలు సామాజిక వర్గానికి చెందిన కొంతమంది నేతలు ఆదివారం మంత్రి సవితను కలిశారు. తాడేపల్లిలో మంత్రిని కలిసి.. తమకు బీసీ 'డి' కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. నాగరాలు సామాజిక వర్గాన్ని బీసీ – డీ కింద పరిగణిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ.. అధికారులు పట్టించుకోవట్లేదని మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు.విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాలో నగరాలు/ నాగరాలు సామాజికవర్గానికి బీసీ – డి కింద కులధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని.. మిగతా జిల్లాలలో ఆ పరిస్థితి లేదని మంత్రికి వివరించారు. కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవటంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నగరాలు/ నాగరాలు సామాజికవర్గానికి బీసీ– డి కులధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు.మరోవైపు నాగరాలు/ నగరాలు సామాజికవర్గం జనాభా.. విశాఖపట్నం, విజయవాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాలలో ఎక్కువగా కనిపిస్తుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోనూ అక్కడక్కడా ఈ సామాజికవర్గానికి చెందివారు జీవిస్తున్నారు. విశాఖలోని మధురవాడ, గాజువాక, తగరపువలస, విజయవాడలోని వన్ టౌన్, శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం, ఇతర గ్రామాలలో, విజయనగరం జిల్లాలోని కొన్ని గ్రామాల్లో నాగరాలు సామాజికవర్గం వారు జీవిస్తున్నారు. అయితే గతంలో ఈ సామాజికవర్గానికి రిజర్వేషన్ లేదు. ఓసీలుగా పరిగణించేవారు. దీంతో రిజర్వేషన్లు కల్పించాలని నాగరాలు సామాజికవర్గం అప్పట్లో ఉద్యమించింది.



## రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమలలో మధురై చెందిన శివ అనే భక్తుడు పొరపాటున వదిలి వెళ్లిపోయిన విలువైన బంగారు ఆభరణాలను గెస్ట్ హౌస్ పారిశుద్ధ్య సిబ్బంది తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. భక్తులు పద్మావతి ఏరియాలోని వకుళమాత గెస్ట్ హౌస్ లో 5 నంబర్ గదిని అద్దెకు తీసుకున్నారు. శ్రీవారి దర్శనం ముగించుకుని వెళ్లిపోయారు. గదిని శుభ్రపరిచేందుకు వెళ్లిన పారిశుధ్య సిబ్బంది.. గదిలో బంగారు చైన్, కడియం, ఉంగరాలు ఇలా మొత్తం 128 గ్రాములు బంగారు ఆభరణాలు రూ.12 లక్షల విలువైనవిగా గుర్తించారు. పద్మావతి విచారణ కార్యాలయంలో పనిచేస్తున్న టీటీడీ సూపర్డెంట్లు దేవపత్ని భాస్కర్ నాయుడు, కుమారస్వామిల ద్వారా భక్తులకు ఫోన్ నెంబర్తో సమాచారం ఇచ్చారు. భక్తుల తగిన ఆధారాలతో తిరిగి తిరుమల పద్మావతి విచారణ కార్యాలయం చేరుకుని టీటీడీ సూపర్డెంట్ల సమక్షంలో ఆభరణాలను భక్తులకు అప్పగించారు. టీటీడీ సిబ్బంది నిజాయతీని కొనియాడిన భక్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు..



# సంపాదకీయం

## సాంకేతిక సామర్థ్యంతో చైనా బెదిరింపు

సెల్ ఫోన్లు దగ్గరనుంచి ఔషధాలకు ఉపయోగించే మూలకాల విషయంలోనూ చైనాపైనే భారత్ ఆధారపడుతుండడం గత కొన్ని దశాబ్దాలుగా పరిపాటిగా సాగుతోంది. భారత్ ప్రభుత్వం స్వదేశీ తయారీ, ఆత్మనిర్భర్ అనే నినాదాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం కలిగిన ఇంజినీర్లనే ఆయుధంగా చైనా ఉపయోగించి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత్ తన ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని విస్తృతంగా పెంచుకోవలసిన అవసరం ఏర్పడింది. చైనా ఇటీవల ఐ ఫోన్ తయారీ సంస్థ 'ఫాక్స్‌కాన్' కు చెందిన భారతీయ పరిశ్రమల్లోంచి చైనా ఇంజినీర్లను వెనక్కి తీసుకోవాలని ఆదేశించడం ప్రత్యేకంగా గమనించవలసిన విషయం. ఫాక్స్‌కాన్ సంస్థ చైనా లోను, అంతర్జాతీయంగా ఎన్నో కేంద్రాలను నెలకొల్పి పేరుగడించిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంస్థ.తమిళనాడు, కర్ణాటక ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీల్లోని సిబ్బందిలో చైనా ఇంజినీర్ల భాగం 1 శాతం కన్నా తక్కువే అయినప్పటికీ, వారెంతో కీలకమైన ఇంజినీరింగ్ పాత్రను నిర్వహిస్తున్నారు. వారిని వెనక్కి తీసుకోవడంలో చైనా అసలు ఉద్దేశం ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే. దీంతోపాటు భారత్ పారిశ్రామిక అవసరాలకు ముఖ్యమైన క్లిష్టమైన యంత్రాలను సరఫరా చేయడంలో విపరీత జాప్యం కలిగించాలన్న ఎత్తుగడ కూడా ఉంది.ఇది ఒక విధంగా ఆర్థికపరమైన బెదిరింపు. అంతర్జాతీయ సంస్థల కార్యకలాపాలను అణగదొక్కడానికి, వారి ఉత్పత్తి స్థావరాలను మార్చడానికి చైనా తన తయారీ సామర్థ వ్యూహాలను అమలు చేస్తుంటుంది. అమెరికాతో వాణిజ్య యుద్ధ తీవ్రతను తగ్గించడానికి చైనా ఇటీవల ప్రయత్నించినప్పటికీ, దాంతో సంబంధం లేకుండా చైనా అమెరికా వ్యూహాత్మక ఆర్థిక పోరాటంలో చిక్కుకోవడంతో భారత్ వంటి దేశాలు ఇరుకున పడుతున్నాయి. అమెరికాతో వియత్నాం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంలో అమెరికాకు ఎగుమతి అయ్యే వియత్నాం ఉత్పత్తులపై 20 శాతం సుంకం విధించడానికి అమెరికా నిర్ణయించింది.అయితే వియత్నాం మీదుగా అమెరికాకు వెళ్లే చైనా ఉత్పత్తులపై 40 శాతం సుంకం విధిస్తోంది. అంటే చైనా ఉత్పత్తులను నిరోధించడానికే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా తన వాణిజ్య భాగస్వాముల ద్వారా రాయితీలను భారీగా పొంది తన మార్కెట్‌ను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, చైనా తన వాణిజ్య భాగస్వాములను తన ఉత్పత్తుల సరఫరా గొలుసులో బంధించడానికి తన తయారీ సామర్థ్యాన్ని వినియోగిస్తోంది. 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా సభ్యత్వం పొందిన తరువాత పశ్చిమ దేశాలు, చైనా అవ్యక్త ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. చైనా నూతన ఆవిష్కరణలు, ఉన్నత స్థాయి తయారీపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, తక్కువ విలువ గలిగిన తయారీని మిగతా దేశాలకు వదిలివేసింది. ఈ అవకాశాన్ని చైనా బాగా వినియోగించుకుని భారీ స్థాయిలో తన ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు సరఫరా చేయడం, వివిధ విభాగాల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవడంలో ముందుంటోంది.ఇంతే కాకుండా ప్రపంచం మొత్తం మీద లభించే చైనాలోనే అత్యధిక శాతం అపురూప ఖనిజాలు లభిస్తున్నాయి. వీటిని 90 శాతం వరకు చైనా శుద్ధి చేయగలుగుతోంది. ఇక భారత్ విషయానికి వస్తే చైనా సరఫరా చేసే ఎపిఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌నెస్), ఎలక్ట్రానిక్ పరికరాల భాగాలు, కెమికల్స్, మ్యాగ్నెట్లు, మొదలైనవి ఎంతో బ్రహ్మాండంగా ఉంటున్నాయి. ఈ విధంగా చైనాపై ఆధారపడడాన్ని బాగా తగ్గించుకోవాలంటే ఉత్పత్తి అనుసంధాన రాయితీలు (పిఎల్ఐ) పథకాలను భారత్ ఎంతో ఆశాజనకంగా తీర్చిదిద్దాలి. స్వదేశీ తయారీని, సరఫరాను పటిష్టంగా రూపొందించడానికి చాలా అవసరాలు తీర్చవలసి ఉంటుంది. ఈ మేరకు సాంకేతిక విద్యపై సునిశిత పరిశీలన తప్పనిసరి. భారత్‌లో ఏటా 1.5 మిలియన్ ఇంజినీర్లు తయారవుతున్నారు. వీరిలో 10 శాతం మంది మాత్రమే 2024లో ఉద్యోగాలు పొందగలిగారు.ఇంకా మరికొన్ని అంచనాల ప్రకారం భారత్‌లో ఏటా 6 లక్షల మంది ఐటి ఇంజినీర్లు తయారవుతున్నారు. అయితే పరిశ్రమలకు కావలసింది మెటీరియల్ ఇంజినీర్లు. పరిశ్రమ ఉత్పత్తుల తయారీకి వీరి అవసరం చాలా ఉంది. కానీ వీరి సంఖ్య తగినంతగా లేదు. ఈ ఇంజినీర్ల వాసి, రాశి పెంచుకోవాలంటే ఆయా సాంకేతిక రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టడం, ఆ మేరకు పాలనా విధానాలు అమలు చేయడం ఎంతో అవసరం. చైనా నుంచి సాంకేతికంగా నైపుణ్యంలోనూ, కీలక ఉత్పత్తుల సరఫరా లోనూ ఎదురవుతున్న సవాళ్లను, బెదిరింపులను ఎదుర్కోవాలంటే భారత్ ముందు చూపుతో నైపుణ్యంతో కూడిన సాంకేతికతను అభివృద్ధి చేయాలి. నిదానంగా తన సాంకేతిక నైపుణ్యంతో తయారీ రంగాన్ని విస్తరింప చేసుకోవాలి. లేకుంటే కీలకమైన యంత్రాల విడిభాగాల తయారీ, సరఫరాలో చైనా ముందు భారత్ దుర్బలంగా మారుతుంది.అయితే ఇటీవల భారత ప్రభుత్వం రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పనకు ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్ల వరకు వెచ్చించడానికి నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమైన ఉద్దేశం అని చెప్పవచ్చు. వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించాలన్నదే ఈ పథకం లక్ష్యం. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకంతోపాటు ప్రైవేట్ రంగ ఆవిష్కరణల కోసం తయారీ రంగం, ఆవిష్కరణలు, ఉద్యోగాల కల్పన, తదితర రంగాలను ప్రోత్సహించడానికే ఈ అద్భుతమైన ప్రణాళిక అని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటివి సత్ఫలితాలు అందిస్తే చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ వర్ధిల్లుతుందని ఆశించవచ్చు.

# పొరపాటు మానవ సహజగుణం - క్షమించడం దైవగుణం !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మనకు చెడు చేసిన వ్యక్తి మన ఆదీనంలోకి వచ్చినపుడు వారిపై హానికరమైన లేదా ప్రతీకార చర్యలకు పూనుకోకుండా వదిలేయడాన్ని 'క్షమాగుణం', 'మన్నించడం', లేదా 'క్షమ' అంటాం. క్షమాగుణం ఓ శక్తివంతమైన ఆయుధం. క్షమాగుణంతో సంతోషం, ఆరోగ్యం సిద్ధిస్తాయి. అందువల్లనే "క్షమయా సాధ్యతే సర్వమ్" అన్నారు పెద్దలు. తనయపైకి రాయి విసిరిన వ్యక్తికి తియ్యనైన ఫలాలను ఇచ్చే వృక్షం, భూమాత ఓర్పును క్షమాగుణానికి నిలువెత్తు నిదర్శనం. 'క్షమయా ధరిత్రి' అని వింటున్నాం. భూమాత క్షమాగుణానికి ప్రతీకగా నిలుస్తున్నది. పొరపాటు చేయడం మానవ సహజ గుణం. క్షమించడం దైవగుణం. మంచి పౌరులకు ఉండవలసిన గుణాల్లో క్షమాగుణం కూడా ప్రధానమైనది. క్షమాగుణం వల్ల క్రోధం నశిస్తుంది.

ప్రపంచ క్షమాగుణం దినోత్సవం:

మనిషికి శాంతి, మనసుకు ప్రశాంతత కావాలి. క్షమాగుణం వల్ల మానసిక ప్రశాంతత కలగడం, అనవసర ఒత్తిడి నుంచి బయట పడడం, అనవసర గొడవలు తగ్గి మానవ సంబంధాలు మెరుగుపడడం జరుగుతుంది. సమస్త జంతువుల్లో మనిషికి మాత్రమే క్షమాగుణం ఉంటుంది. క్షమాగుణం ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌర సమాజం ప్రతి ఏట 07 జూలై రోజున "ప్రపంచ క్షమాగుణం దినం (గ్లోబల్ ఫర్గివ్‌నెస్ డే) పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. క్షమాగుణం ప్రాధాన్యాలను అవగాహన పర్చడం, దాని ప్రయోజనాలను వివరించడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ దినోత్సవం ఉపకరిస్తుంది. క్షమించే వారిని చేతకాని వాడిగా చూస్తున్న సమాజం మనది, కాని అది ఒక అసమానమైన గొప్ప గుణం అని తెలుసుకోవాలి. క్షమాగుణం లేని వారిలో ఆందోళన, ఒత్తిడి, బిపీ, అసహజ భావోద్వేగాలు, ఆవేశాగ్ని, నిరాశలు పెరుగుతూ మానసిక ప్రశాంతత, జీవన సమతుల్యతలు తరుగుతాయి.

క్షమించడం ఓ స్వయం నియంత్రణ:

క్షమించడమనేది ఒక స్వయం నియంత్రణ. పశ్చాత్తాప బుద్ధి కలిగిన వాడికి క్షమాగుణం విలువ తెలుస్తుంది. నటించే వారికి క్షమాభిక్ష దుష్ఫలితాలను ఇస్తుంది. దోషికి తగిన శిక్ష విధిస్తేనే అది అతడిని నిర్దోషిగా మార్చుతుంది. ఓరిమికి పరాకాష్ఠ క్షమాగుణమే. ఇది ధీరుల, జ్ఞానవంతుల లక్షణం. ఎవరు కోపగించుకున్నా తాను నిబ్బరంగా ఉంటూ, కఠినమైన మాటలు పలికినా విననట్లు జవాబు ఇవ్వకుండా ఉండడం, అవమానం పొందినా మనసులో పెట్టుకోకుండా ఉండడం, ఆ వ్యక్తిని క్షమించడం లాంటి లక్షణాలు క్షమించే వారికి ఉంటాయి. క్షమాగుణంతో పాటు సహనశీలత ఉన్న వారు దైవ సమానులుగా భావించబడుతూ, మనిషిని మహాత్మున్ని చేస్తాయి. పగ వల్ల పగ పోదని గమనించాలి.

పగపై నీళ్లు చల్లే గుణమే క్షమాగుణం. క్షమాగుణం ఉన్న వారిలో పగ, కోపం లాంటివి ఉండవు. కోపంలోనూ, పగలోనూ చేసే పనులు విధ్వంసకరంగా, అత్యంత చెడు చేసేవిగా, మానవ సంబంధాలను తుంచేవిగా ఉంటాయి. అపకారికి ఉపకారం చేయడమే క్షమాగుణం అనబడుతుంది. క్షమాగుణం ఆచరణయోగ్యమే కాని అసాధ్యం కాదు. లౌకిక జీవితంలో సుఖశాంతులకు, ఆధ్యాత్మిక జీవితంలో ఉన్నతికి ఉపయోగపడేది క్షమాగుణమే. ఓర్పు, క్షమ, శాంతి అనే గుణాలు జీవితాన్ని అర్థవంతంగా చేస్తాయి.

బలహీనుడు ఎన్నడూ క్షమించలేడు, క్షమాగుణం బలవంతుడి లక్షణం. క్షమాపణ మన హృదయాలను, ఆత్మను స్వేచ్ఛగా మార్చుతుంది.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. ''రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు.

మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.



# బహుముఖ ప్రజ్ఞాశాలి మిక్కిలినేని



పౌరాణిక, జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించి, అందరి మన్ననలను పొంద గలిగిన ప్రముఖ తెలుగు రంగస్థల, సినిమా నటుడు మిక్కిలినేని. అయితే రాధా కృష్ణ మూర్తి, చాలా మందికి చలన చిత్ర నటుడిగా తెలుసు. కొద్ది మందికి రంగ స్థల నటుడిగా తెలుసు. మరికొంత మందికి స్వాతంత్ర్య సమర యోధునిగా, నిజాం వ్యతిరేక ఉద్యమ కారునిగా తెలుసు. ఇంకొంత మందికి గ్రంథకర్తగా తెలుసు. కొందరికే కమ్యూని స్టుగా బాగా తెలుసు. అందుకే "బహుముఖ ప్రజ్ఞాశాలి''. అన్న మాటకు నిలువుటద్దంగా నిలిచారు మిక్కిలినేని.మిక్కిలినేని గా సుపరిచితులైన మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి (జూలై 7, 1916 – ఫిబ్రవరి 22, 2011) ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలంలోని లింగాయ పాలెంలో 1914, జులై 7న జన్మించారు. కోలవెన్నులో అమ్మమ్మ దగ్గర పెరిగిన ఆయన నాటకాలపై మక్కువతో రంగస్థలం వైపు మళ్లారు. జానపద కళారూపాలతో ప్రభావితులై కపిలవాయి రామనాథ శాస్త్రి శిష్యులైనారు. జానపద, పౌరాణిక నాటకాల్లో పురుష, స్త్రీ పాత్రలను ధరించి ప్రేక్షకులను ఆకట్టు కున్నారు. బ్రిటిష్ పాలకుల వ్యతిరేక పోరాటాలు చేశారు. హేతువాద ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్తగా ఎన్నో ఉద్యమా లను నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సహాయ పడ్డారు. అన్యాయం జరుగుతున్న చోట న్యాయ పోరాటం చేయాలని గళం విప్పిన ఆయన...ప్రజానాట్య మండలికి వ్యవస్థాపక సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. స్వాత్రంత్ర పోరాటాల్లో పాల్గొని ఐదుసార్లు జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిజాం పాలన కు వ్యతిరేకంగా కొంతకాలం పోరాడారు.పల్నాటి యుద్ధం, బొబ్బిలి యుద్ధం, కాటమరాజు కథ తదితర 30 చారిత్రక, జానపద కళారూపాల ద్వారా ప్రజలను సమీకరించిన ప్రజానాట్య మండలి 1940లలో నిషేధానికి గురైంది. ఫలితంగా కొందరు సినీ రంగాన్ని ఆశ్రయించారు. వారిలో మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి వంటి ముఖ్యులున్నారు. సహజంగా సినిమా రంగంపై ఆసక్తితో మిక్కిలినేని అలా ఆ దారి పట్టారు. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు తండ్రి కె.ఎస్.ప్రకాశరావు దర్శకత్వం వహించిన 1949లో 'దీక్ష' సినిమాతో సినిమా కెరీర్‌ని మొదలు పెట్టారు మిక్కిలినేని. 1949లో కేఎస్ ప్రకాశ రావు దీక్షతో మొదలై బాలకృష్ణ సినిమా భైరవ ద్వీపం వరకూ 400లకు పైగా తెలుగు చిత్రాల్లో నటించి, పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో భిన్న విభిన్న పాత్రలు ధరించారు. ఐదుసార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు. గ్రంథాలయ, హేతువాద ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్త, నాటకరంగ నటులు, 'ఆంధ్రుల నట రత్నాలు' తదితర రచనలను చేసినవారు, ప్రజానాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు, 'తెలుగువారి జానపద కళా రూపాలు' గ్రంథ రచయిత. 'మన పగటి వేషాలు', 'ఆంధ్రుల నృత్యకళావికాసం' తదితర పరిశోధనాత్మక గ్రంథ రచయిత మిక్కిలినేని. ఆయన వంటి నూనూగు మీసాల కుర్రాళ్లను అప్పటి సంక్షుభిత సమాజం రాటుదేల్చింది. అంతర్జాతీయంగా ఫాసిస్టులకు, దేశీయంగా బ్రిటిష్ – నైజాం నియంతృత్వానికి, ఆంధ్ర ప్రాంతంలో జమీందారీల అణచి వేతకు వ్యతిరేకంగా కమ్యూ నిస్టు పార్టీ రూపొందించిన కళాసైన్యం ప్రజానాట్య మండలి. ఆ వాతావరణంలో భార్య సీతా రత్నాన్ని మిక్కిలి నేని ఎనభై ఏళ్లనాడు నాటక రంగానికి పరిచయం చేసిన ప్రజా కళాకారులు.

కపిలవాయి రామనాథ శాస్త్రి శిష్యరికంలో 'మిక్కిలినేని' ఇంటి పేరుగల వారికి గర్వకారణంగా బహుముఖంగా ఎదిగి, ఫిబ్రవరి 22, 2011 తేదీన మంగళవారం మిక్కిలినేని విజయవాడలో తన 95వ ఏట మరణించారు. నాటక రంగానికి చెందిన 400 మంది కళాకారులను 'నటరత్నాలు' శీర్షిక ద్వారా తెలుగు పాఠకులకు పరిచయం చేసిన ప్రత్యేకత మిక్కిలినేనిదే. వీధి నాటకాలు – జముకుల కథలు – బుర్రకథలు ప్రదర్శిం చిన పాత రోజులను మరవ కుండా, పాత స్నేహితాలను పునరావిష్క రించుకుంటూ తెలుగు నేల నాలుగు చెరగులా తిరిగి స్వయంగా తెలుసుకున్న సమాచారంతో 'ఆంధ్ర నాటకరంగ చరిత్ర' రచించారు. నటరత్నాలు (1980, 2002)ఆంధ్ర నాటకరంగ చరిత్ర, తెలుగువారి జానపద కళా రూపాలు, ప్రజా పోరాటాల రంగస్థలం, ఆంధ్రుల నృత్య కళా వికాసం, తెలుగు వారి చలన చిత్ర కళ తదితర రచనలు చేశారు.నాటకాల్లో అనుభవం ఉండటంతో ఏ పాత్ర ఇచ్చినా ఆయన లీనమై నటించే వారు. దీంతో దర్శక నిర్మాతలు ఆయన కోసమే ప్రత్యేకంగా పాత్రలు రాసేవారు. ఐదు దశాబ్దాలపాటు సినీరంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలను పోషించిన ఆయన సుమారు 400 చిత్రాలలో నటించారు. భైరవద్వీపం ఆయన చివరి చిత్రం. నందమూరి తారక రామరావుతోనే ఏకంగా 150 సినిమాల్లో నటించడం ఓ రికార్డు.మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మరణంతో జీవించి వున్న తెలుగు సినీ కళాకారుల్లో తానే పెద్ద" అన్నారు డా. అక్కినేని నాగేశ్వరరావు. నాటక రంగానికి, జానపద కళలకు వీరు చేసిన సేవలకు ఆంధ్ర విశ్వ విద్యాలయం కళా ప్రపూర్ణ పురస్కార మిచ్చింది.

తెలుగు విశ్వ విద్యాలయం ఎన్.టి.ఆర్ ఆత్మగౌర పురస్కారంతో ఆయనను సన్మానించింది. 1999లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం లభించింది.

# కీర్తిచక్ర' పొందిన మొదటి సైనికేతరుడు వాడపల్లి

భారత దేశంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా బహూకరించే అత్యున్నత పురస్కారాలలో 'కీర్తిచక్ర' రెండవది. అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికాధికారులకు మాత్రమే ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. అయితే... ఓ సైనికేతర పౌరుడైన వాడిపల్లి వెంకటేశ్వరరావు మొట్ట మొదటి సారిగా ఆ పురస్కారాన్ని పొందడం వెనుక...ఆయన చేపట్టిన పదవీ బాధ్యతలు, అందించిన సేవలు, అన్నింటినీ మించి త్యాగనిరతి కారణాలు. భారతదేశంలో కీర్తిచక్ర పొందిన మొట్టమొదటి సైనికేతర పౌరుడైన వి.వి. రావు గా వాసికెక్కిన వాడపల్లి వెంకటేశ్వరరావు (ఆగష్టు 26, 1963 – జూలై 7, 2008)1963 ఆగష్టు 26వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో వాడపల్లి అప్పలాచార్యులు, సుభద్ర దంపతులకు జన్మించారు. పుట్టిన చోటే ఎస్.ఎస్.సి. వరకు చదివిన ఆయన.. ఎ.పి.ఆర్.జె.సి. నాగార్జున సాగర్ లో ఇంటర్మీడియట్ పూర్తిచేశారు.సివిల్ సర్వీసెస్ లో టాపర్ గా నిలవడమే తన ధ్యేయమని తన సిల్వర్ జూబ్లీ కళాశాల మిత్రులతో వి.వి.రావు చెప్పడం వల్ల అందరూ వి.వి.రావును పేరుతో కాకుండా "టాపర్" అని పిలిచేవారు. వాడ్రేవు చినవీరభద్రుడు కూడా ఆయన సహాధ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో చురుకుగా ఉండే ఆయన.. ప్రవేశ పరీక్ష రాసి, తద్వారా కర్నూలులో వుండే సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ.గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1983 నుండి 1985 సం.లో హైదరాబాదులోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం నుండి ఎం.ఫిల్ పూర్తి చేశారు. తర్వాత అదే విశ్వ విద్యాలయం నుండి ఆసియా దేశాలతో భారతీయ సంబంధాలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సంపాదించారు. వెంటనే 1990 సంవత్సరంలో సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరై ఆప్షన్స్ లో ఐ.పి.ఎస్./ఐ.ఎఫ్.ఎస్. లకు అవకాశం వుండగా ప్రపంచ దేశాలతో భారత సంబంధాలపై పరిశోధన ద్వారా మంచి పట్టు వుండడంతో, రిటైర్డ్ హెల్త్ ఎక్స్ టెన్షన్ అధికారి అయిన తండ్రి వాడపల్లి అప్పలాచార్యులు సూచన ద్వారా ఇండియన్ ఫారిన్ సర్వీస్ ను ఎంపిక చేసుకున్నారు. తొలుత ఆయన జర్మనీలోని భారత రాయభార కార్యాలయంలో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత శ్రీలంక, నేపాల్, భూటాన్, ఇండియా, అమెరికా వంటి దేశాలలో 1990 నుండి 2005 వరకు పనిచేశారు. ఆఫ్ఘనిస్తాన్ లోని రాయబార కార్యాలయంలో పని చేయడానికి చాలా మంది అయిష్టత వ్యక్తం చేయడంతో... ఆ స్థితిలో భారత ప్రభుత్వం ఆ పదవికి వి.వి.రావును నిర్ణయించింది. విధి నిర్వహణలో మంచి పట్టుదల, సమర్ధత కలిగిన అధికారిగా గుర్తింపు పొందిన ఆయన.. ప్రభుత్వం తనకు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రతిష్టాత్మకంగా, ప్రత్యేకించి సవాలుగా తీసుకొని అక్కడ విధులలో చేరారు.అక్కడి కాబూల్ లోని భారత రాయబార కార్యాలయంలో కన్సులేట్ గా 3 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆఫ్ఘనిస్తాన్ లోని ముఖ్యమైన భాషలలో ఒకటైన "దారి" భాషలో చక్కటి పట్టువున్న వి.వి.రావు భారత్, ఆఫ్ఘన్ ఇరుదేశాల సంబంధాలను, మైత్రీ బంధాన్ని ఇనుమడింప జేశారు. 2008 జూలై 7వ తేదీన కాబూల్ లోని భారత రాయబార కార్యాలయం ముందు జరిగిన తీవ్రవాదుల ఆత్మాహుతి దాడిలో మొత్తం 41 మంది మృతి చెందగా... ఆ దూరదృష్ట అవాంఛిత దుర్ఘటనలో భారత రక్షణ విభాగానికి చెందిన బ్రిగేడియర్ మెహతాతో పాటు మరో ముగ్గురు కార్యాలయ సిబ్బంది మరణించారు. అలా మరణించిన వారితో పాటుగా, భారతీయ దౌత్యవేత్త అయిన 44 యేళ్ళ వాడపల్లి వెంకటేశ్వరరావు కూడా వున్నారు. ఆ విధంగా విధి నిర్వహణలో అసువులు బాసి, అమరులైన ఆయనకు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికాధికారులకు ఇచ్చే కీర్తిచక్ర పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా కీర్తిచక్రతో గౌరవించబడిన మొట్టమొదటి సైనికేతర భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు.వి.వి.రావు పదవికి సమానమైన హోదా కలిగిన భారతీయ సాంస్కృతిక సంస్థ, బ్యాంకాక్ కు డైరెక్టర్ గా పదవీ బాధ్యతలను ఆయన ధర్మపత్ని వాడపల్లి మాలతీరావుకు భారత ప్రభుత్వం అప్పగించి గౌరవించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అంబా భవాని దేవాలయ అభివృద్ధికి కృషి

## -భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి






నారాయణపేట టౌన్ జూలై 06(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని శ్రీ అంబా భవాని దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు జరిగాయి. బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, భవసార్ క్షత్రియ సమాజ్ సభ్యులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంబా భవాని దేవాలయం నిర్మాణ దశలో ఉందని, దేవాలయ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, సమాజ్ సభ్యులు నరేష్, నారాయణ, అంబరేష్, రాజ్ కుమార్, శశికళ, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, ఎం.సంతోష్, శ్రీనివాస్, నాగురావు, భాస్కర్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ నందీశ్వరస్వామి దేవాలయ సందర్శన.మద్దూరు మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ఉన్న శ్రీ నందీశ్వరస్వామి దేవాలయాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. దేవాలయం నిర్మాణంలో ఉందని, నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని కోరారు. అదే విధంగా గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, నాగిరెడ్డిపల్లి గ్రామంలోని పురాతన శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాజ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శివరాజస్వామి, మాజీ సర్పంచ్ జి.వీరారెడ్డి, శరత్, సాయప్ప, చంద్రప్ప, శ్రీశైలం, శివరాజ్, సునీల్ కుమార్, కైలాష్, సాయప్ప, శివకుమార్, మల్లికార్జున్, కృష్ణ, నారాయణపేట జిల్లా ధూప, దీప నైవేద్యం కమిటీ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నర్సింహాచారి, చంద్రమౌళి చారి, వేణుగోపాల్, మహేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, మొగులప్ప, నారాయణ, రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి,బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



నారాయణపేట టౌన్ జులై 6(వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి, భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్ దో నిశాన్ ఔర్ ధో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా నహి చలేగా అంటూ ఆరోజు ఆనాటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రిమండలి నుండి తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించి భారతీయ జన సంఘాన్ని ప్రారంభించినట్లు ఆయన గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించి చలో కాశ్మీర్ అంటూ ఆ కాలంలోనే 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమానికి పునాది వేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని వారి వారసులుగా భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ, అమిత్ షా జోడి దానిని రద్దు చేసి నేడు దేశానికి శాంతి కల్పించారని అన్నారు.ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ చీకటి రోజులను వ్యతిరేకిస్తూ ఆమె మంత్రిమండలిలో రక్షణ శాఖను నిర్వహిస్తున్న బాబు జగ్జీవన్ రామ్ ఆమె నిరంకుశ నియంతృత్వ ధోరణికి నిరసనగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి లోక నాయక్ జయప్రకాష్ నారాయణ పిలుపుమేరకు జనతా పార్టీలో చేరిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కూడా ఈ రోజే జరుపుకోవడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ, జిల్లా బిజెపి కోశాధికారి బిల్డర్ వెంకట రాములు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు యాదగిరి నగేష్,గోపాల్ యాదవ్, బి రమేష్,పట్టణ బిజెపి శాఖ ప్రధాన కార్యదర్శి నక్క సత్యనారాయణ, వడ్డే దత్తు, పాండు, మొగులప్ప యాదవ్, చేతన్, సీనియర్ బిజెపి నాయకులు సైదప్ప, అమ్మనూల చందు, కిరణ్ కుమార్ డగే, ఉమాకాంత్ బన్సు దే తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం: జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



మధిర,జులై 6(వుదయం ప్రతినిధి): సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డిఅన్నారు.ఆదివారం మధిర రిక్రిడేషన్ క్లబ్ లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగింది.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారనిమండిపడ్డారు.బీజేపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చుతున్నట్లు ఆరోపించారు.దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు,విద్య, వైద్యం మరింతమెరుగుపడాలన్నారు.ప్రజా భాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏపూరి రవీందర్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురళీకృష్ణ,ఎంఎ రహీం మడపల్లి లక్ష్మణ్, జల్లా బ్రహ్మం,పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్వర్యంలో ఘనంగా శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



మధిర జూలై 6 (వుదయం ప్రతినిధి) మధిర బీజేపీ కార్యాలయం లో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, యావత్ భారతావని ఏకీకరణ కోసం కృషి చేసిన భారతమాత ముద్దు బిడ్డ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు.అర్పించిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి,రామిశెట్టి నాగేశ్వరావు జిల్లా నాయకులు పాపట్ల రమేష్ మండల నాయకులు,పగడాల నాగేంద్రబాబు పట్టణ ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ, పింజారి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి.

## -కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్.





ఖానాపురం జులై 6 వుదయం (ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుగులోతు రాజునాయక్ లబ్ధిదారులకు తెలిపారు. మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులతో కలిసి నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక కృషితోనే నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలుపుతూ, మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలుపుతూ, లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ప్రొజడింగ్ కాపీలను (ధ్రోపత్రాలను) లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూడు దేవేందర్ నాయక్, గుగులోత్ సంతోష్, ధారావత్ బిచ్చా, ధారావత్ బాల్య, గుగులోతు పవన్, రమేష్, పాండ్యా, మూడు పూలు, మూడు కిషన్, గుగులోతు దాన్ని, గుగులోతు వాలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "చామల యాదగిరి రెడ్డి 103వ" జయంతి



శాలిగౌరారం, జూలై 6, (వుదయం ప్రతినిధి): స్వతంత్ర సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత చామల యాదగిరి రెడ్డి 103వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సమరం రెడ్డి మాట్లాడుతూ...శాలిగౌరారం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని , తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసిన వ్యక్తి చామల యాదగిరి రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత చామల యాదగిరి రెడ్డి కుమారుడు చామల వెంకటరమణ రెడ్డి, వడ్లకొండ పరమేష్ , మొగుళ్ల శ్రీనివాస్, చింత ధనుంజయ్ , బొల్లి కొండ గణేష్,శాలిగౌరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు నగేష్, ననుబోతు అంజయ్య, మిరియాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశానికి ఉషన్నపల్లిలో ఉచిత శిక్షణ



పెద్దపల్లి జిల్లా:జూలై, 6 (వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నవోదయ, సైనిక్ స్కూల్ల ప్రవేశానికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ప్రవేశ పరీక్షల కోసం నాలుగో, ఐదో తరగతి విద్యార్థులకు పాఠశాల పని వేళలకు ???? రోజూ రెండు గంటల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులైన సబ్జెక్టు టీచర్ల చేత ప్రత్యేక బోధన ఉండనుందని చెప్పారు. ఇతర పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ఈ శిక్షణకు అర్హులేనని పేర్కొన్నారు. శిక్షణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తల్లిదండ్రులను ఆయన కోరారు. ఇకపోతే, ఊషన్నపల్లి పాఠశాలకు రూ.20 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆదివారం ఆ పనులను ఆయన తన సతీమణి ఈర్ల సునీతతో కలిసి పరిశీలించారు.

# ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామారెడ్డి



నారాయణపేట టౌన్ జూలై 06(వుదయం ప్రతినిధి) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి జి. వెంకట్రామారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేందర్ మోడీ కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తూ పాలన కొనసాగిస్తున్నారని ఇందుకు నిరసనగా ఈ నెల 9న జరిగే సమ్మెకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని దీనిని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలుగా కార్మికులపై రైతులపై సామాన్య ప్రజలపై మోయలేని భారం వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు.స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటినీ సవరించి యజమానులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చారనీ వీటిని అమలు చేస్తే కార్మికులు కట్టు బానిసత్వంలోకి నెట్టేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికులకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 పని దినాలు కల్పించి,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు స్వామినాథుని సిఫారసులు అమలు చేయాలని గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతును వ్యవసాయని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పద్ధతికి నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9 కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేయనున్నట్లు ఆయన సందర్భంగా గుర్తు చేశారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కార్మికులు కర్షకులు ఐక్యంగా నిరసన ర్యాలీలలో సభలలో పాల్గొనాలని కార్మిక కర్షక వ్యతిరేక విధానాల పైన నిరసన వ్యక్తం చేయాలన్నారు.

# కనకదుర్గమ్మ, వాసవి మాత అమ్మవార్లకు ఆషాడ సారె



జూలై 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆషాడ మాసం సందర్భంగా ఆలయంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు వాసవి మాత అమ్మవార్లకు ఆషాడ మాస సారే ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు ఈ నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు అమ్మవార్లు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు భక్తులు శ్రీ విజయ మహాగణపతి మరియు శ్రీమట్టి భక్తాంజనేయ స్వామి వారి ఆలయం ఆలయం నుండి కావిడితో మేళతాళాలతో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్దకు విచ్చేశారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహిళలు అమ్మవార్లకు చీర,సారె, సమర్పించారు అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయం వద్ద నారాయణ సేవ(అన్న దానం) నిర్వహించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, దారా ప్రసాద్,వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్,వినోద్, సాయిరాం, వెంకటేశ్వరరావు, మాడా లక్ష్మీనారాయణ, గంగిశెట్టి వెంకన్న,అఖిల్, పోసి, దారా తాతరావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

## -బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



పరకాల, జూలై 06(వుదయం జిల్లా ప్రతినిధి) : దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారికి కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఘన నివాళులు అర్పించారు. మలకపేట గ్రామం పరకాల మండలం హనుమకొండ జిల్లాలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, మలకపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మానురి రాజు, మలకపేట భక్తాంజనేయ ఆలయ కమిటీ డైరెక్టర్ నిట్టె బాలరాజ్, మలకపేట గ్రామ మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, కాంగ్రెస్ నాయకులు దుమ్మాటి దాస్, దొమ్మాటి శంకర్, దుమ్మాటి చార్లెస్, పైడిపాల బాలకృష్ణ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాలలో తొలి ఏకాదశి పర్వదినమును పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 6. నర్సంపేట పట్టణంలో తొలి ఏకాదశి శయన ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం రోజున నర్సంపేట లోని పలు వైష్ణవ ఆలయాల్లో ఘనంగా పూజాధికాలు జరిగాయి శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానములో మూల విరాట్ కు పంచామృత అభిషేక మహోత్సవము ముదుంబై రామానూజా చార్య ఆధ్వర్యంలో, ద్వారకాపేట లోని ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామివార్లకు పంచామృత అభిషేకం లక్ష పుష్పార్చన ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య ల ఆధ్వర్యంలో, కొమ్మాల శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చనలు అర్చకులు చక్రవర్థుల రామాచార్య, వంశీ, ఫణి ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర రావు, గుంటూరు పల్లె శ్రీరామాలయంలో అర్చకులు రంగనాధ స్వామి పంచామృత అభిషేకం పూర్తి చేసి భక్తుల మధ్య పూజాదికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట నుండి సమస్త వికాస తరంగిణి శాఖలు బృందలుగా ఏర్పడి పలు ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. ఈ పర్వదిన వేడుకల్లో ఆలయ కమిటీ పెద్దలు బృందం భక్తులు దాతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ రిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, శ్రీరాములు, షకీల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సంవత్సరం విద్యార్థులకు

# తరగతులు ప్రారంభంలి స్థానిక

రామన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఇటీవల అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యామని , విద్యార్థులు తరగతులకు తప్పక హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలోకి అడ్మిషన్ పొందలేకపోయిన విద్యార్థులు కళాశాలలో తమ పేరు నమోదు చేసుకోవాలని, వారికి ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ తర్వాత జరిగే దోస్త్ లో అడ్మిషన్ కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు కూడా తరగతులకు సక్రమంగా హాజరుకావాలని కోరారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

# సందర్భంగా ఘన నివాళులు



అలంపూర్ జూలై 06 (ప్రుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మాదిగ వాడలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి 39వ వర్ధంతి సందర్భంగా ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు అనేకమైన సేవ చేశారని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు పరచుటకు ముందుండి బడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందేటట్టు కృషి చేశారని కొనియాడారు.ప్రస్తుతం యువతని మహనీయుల ఆశయాల వైపు మహనీయుల అడుగుజాడల్లో నడిపేటట్టు నాయకత్వం పనిచేయాలని ఆ దిశగా సామాజిక ఉద్యమకారులు ప్రజా సంఘ నాయకులు ఆ దిశగా ఆలోచించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు దండోరా ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోరంట్ల రాణమ్మ, కాంగ్రెస్ నాయకులు దేవేందర్, పీఈటి సుబ్బన్న, అడ్వకేట్ విజయ్ కుమార్, కొండపల్లి కృష్ణ, అశ్వ మారెప్ప, మాచర్ల ప్రకాష్ , బలిగేర ప్రతాప్, సురేందర్, ఐజ ఆటో ప్రసాద్, రాజరత్నం, దన్నాడ సుంకన్న, ఇమ్మానియేల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం ఎమ్మెల్యే

# గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో షర్బత్ పంపిణీ

**-సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం.. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త

# సమ్మెను విజయవంతం చేయండి

**-ఏఐటియూసి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల దాసు**



బెల్లంపల్లి, జులై06 (ప్రుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం తాండూరు మండలంలోని భగత్ సింగ్ భవన్లో ఏఐటియూసి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల దాసు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ గా విభజించి కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేకుండా చేసి కార్మికులను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక తిప్పి కొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బయ్యా మొగిలి, మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బాణేష్, ఎక్స్ ఎంపీపీ కామెర మల్లయ్య, మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, మలిశెట్టి సత్యనారాయణ ఆర్గనైజేషన్ కార్యదర్శి వాసాల నాగరాజు మండల కోశాధికారి పట్టి శంకర్, మండల కార్యవర్గ సభ్యురాలు దాసరి లక్ష్మీ, శాఖ కార్యదర్శి కొండ సాయి కుమార్,హమాలీ యూనియన్ తాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ కమిటీ నుంచి తప్పుకుంటున్నట్లు

# ప్రకటించిన చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్.

**-శేష జీవితమంతా రాముని సేవకునిగా పనిచేస్తా.**



జన్నారం,జులై 6 (ప్రుదయం విలేకరి) శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటి చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆలయ కమిటి ట్రస్ట్ చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్ తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ రాంనగర్ లోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ,ఇప్పటివరకు ఆలయాన్ని దాతల సహకారంతో ఆధునికరించాన్నారు. కీర్తిశేషులు తమ తల్లిదండ్రుల,అప్పటి ఆలయ కమిటి చైర్మన్ సుధాకర్ రావు కోరిక మేరకే ఆలయ కమిటి చైర్మన్ బాధ్యతలు 2003 నుంచి స్వీకరించానని ఆయన చెప్పారు. ఇప్పటివరకు దాతలు డబ్బులు,వస్తు రూపకంగా ఆలయ ట్రస్ట్ కు ఇచ్చారని ఇంకా లోటు బడ్జెట్ ఉందని ఆయన తెలిపారు. 2025 జులై 6 నుంచి ట్రస్ట్ చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఇకనుంచి తనకు ఎలాంటి సంబంధం లేదని,ఆలయ కమిటి భూమిని చైర్మనుగా తన వద్ద ఉన్న ఆధారాలతో కాపాడుతూ వచ్చానని,ఆలయ భూమి విషయంలో మూడు కుటుంబాలు తమదంటే తమదని అంటున్నాయని,తనకున్న డాక్యుమెంట్ల సమాచారం మేరకు స్పష్టత లేనందున,వచ్చే కమిటియే చూసుకోవాలని ఆయన చెప్పారు. ఇప్పటివరకు తనకు సహాయ,సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కమిటి సలహాదారుడు ఎం.ఆర్ నర్సింగరావు,కార్యదర్శి జాజాల శ్రీనివాస్,కోశాధికారి గుండ సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ గుప్తా,నేతలు గుర్రం మోహన్ రెడ్డి,కొమరవెల్లి లాలయ్య,నోముల మధుసూదన్,నోముల రాజకుమార్, రాజేందర్, నందీర్ కుమార్,శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని

# దర్శించుకున్న చింతమనేని.



అన్నపురెడ్డిపల్లి, జులై 06 : (ప్రుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కుటుంబ సమేతంగా అన్నపురెడ్డిపల్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అన్నపరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, అన్నపురెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే నాగుల మీరా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బోడి నాయక్, నరేష్ తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా అధికారంలో వచ్చే టైం దగ్గరలోనే ఉంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ

# జయంతి వేడుకలు.




కుత్బుల్లాపూర్, జులై 6,(ప్రుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు నరేంద్ర చౌదరి అధ్యక్షతన జనసంగ్ వ్యవస్థాపకులు భారతీయ జనతా పార్టీకి మూల సిద్ధాంతకర్త శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చిత్తశుద్ధితో పనిచేసి తన ప్రాణాలను అర్పించారని ఆ మహనీయుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ గౌడ్, సాయి కిషోర్, ఉపాధ్యక్షులు నల్లమోతు నరేష్, యువమోర్చా నాయకులు అనిరుద్ర, జూకంటి నరసింహారెడ్డి, కోశాధికారి రవి కుమార్, ఓబిసి మోర్చా నాయకులు వేణుమాధవ్, గిరిజన మోర్చా నాయకులు రఘు, యువ నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి 50,116 రూపాయల

# విరాళం అందజేత మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి

**-కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్**



వెల్దండ జులై 6 (ప్రుదయం ప్రతినిధి) మండల పరిధిలోని తిమ్మి నోనీ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్,మాజీ సర్పంచ్ రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహ కులకు ఆదివారం 50,116 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు.. తిమ్మి నోనీ పల్లి,రాచుర్ తండా ప్రజలకు ఎల్లప్పుడూ అండ గా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి రమా కాంత్ రెడ్డి యాది రెడ్డి రమేష్ రెడ్డి శివరాజ్ గౌడ్ శేఖర్ గౌడ్ రవి గౌడ్ శ్రీను శ్రీకాంత్ జగదీష్ హర్ష కృష్ణ రామ స్వామి కృష్ణయ్య బాల్ రాజ్ వెంక టయ్య నాగమ్మ అలి వేలమ్మ చంద్రమ్మ అలివేల శోభన్ నరసింహ లక్ష్మ య్య గోపాల్ నాయక్ చిన్న నాయక్ కిషన్ గోపా ల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా

# నిరాశ్రయులకు అన్నప్రసాద వితరణ.



కోరుట్ల జూలై 06 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదినం సందర్భంగా 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎండి రిజ్వాన్ పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు పట్టణంలోని నిరాశ్రయులకు అన్న ప్యాకెట్లను పంపిణీ చేశారు అనంతరం రిజ్వాన్ పాషా మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీకి ఉపాధ్యక్షులు ఎంఎ నయీామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ అబ్దుల్ రహీం కాంగ్రెస్ పార్టీ వివిధ గోదార నాయకులు కార్యకర్తలు 21వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సాయి వర్ధన్ పుట్టినరోజు

# సందర్భంగా అనాధలకు అన్నదానం



మధిర జూలై 6 (ప్రుదయం ప్రతినిధి) సామినేని రామనాథం, సుజాత ల పుత్రుడు సాయి వర్ధన్ 25 వ జన్మదిన వేడుకలను మధిర పట్టణంలోని ఆదరణ ఫౌండేషన్ లో సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మధిర సేవా సమితి సభ్యుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సేవకులు లంకా కొండయ్య పాల్గొని నిస్సి హరిణి సేవలకు మధిర సేవా సమితి తోడ్పాటుకు ప్రత్యేక జానపద గీతాలు ఆపన చేసి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు. పలువురు సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకలు పెళ్లిరోజు వేడుకలను ఇటువంటి సేవ చేసే ఆస్మాలకు తగిన సహాయం అందించాలని తెలిపారు. అనంతరం ఆదరణ ఫౌండేషన్ లోని అభాగ్యులకు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్ల పోతు ప్రసాదరావు, ముప్వా రామకృష్ణ, లంకా కొండయ్య, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, దాచేపల్లి రాము, చల్లా సత్యనారాయణ, బాణాల శంకరాచారి, నకిరి కంటి గోవిందు, దొడ్డ శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్లకు సిద్ధం కావాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షులు టపాల రామాంజనేయులు**



అలంపూర్ జూలై 06 (ప్రుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎలక్షన్లకు అందరూ సన్నద్ధం కావాలని ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ స్థానికంగా జరిగే ఎలక్షన్లలో ఓటు అడిగే హక్కు ఒక్క భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉన్నదని తెలిపారు. ఎందుకనగా 2014 నుంచి మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ ప్రధానమంత్రి అయినప్పటి నుండి నేరుగా గ్రామ పంచాయతీ లకు బడ్జెట్ వేయడం జరుగుతుంది. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు అందులో సిసి రోడ్లు, వీధి బల్బులు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, ఉచిత సన్న బియ్యం కార్యక్రమం, అదే విధంగా ఆయుష్మాన్ భారత్, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ఆడపడుచులకు సుకన్య యోజన పథకం, చిరు వ్యాపారస్తులకు ముద్ర లోన్, ఎలాంటి సురిటి లేకుండా ఇవ్వడం జరుగుతుంది. 20 రూపాయలకే రెండు లక్షల ఇన్సూరెన్స్ పథకం ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాలలో 90% కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్లలో బిజెపికి మద్దతు ఇస్తే నేరుగా కేంద్రం నుంచి నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తామని అదేవిధంగా గ్రామాలలో ప్రతి అభివృద్ధి పథకం ఇప్పటికీ కేంద్రం నిధులు ఇస్తున్నదని తెలిపారు. కాబట్టి వచ్చే ఎలక్షన్లలో కాషాయం జెండా ఖచ్చితంగా ఎగురుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ కంటెస్టడ్ ఎమ్మెల్యే రాజ గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్ బోటే, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, మండల ఎన్నికల ఇన్చార్జ్ సంజీవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వడ్డేపల్లి మండల అధ్యక్షులు నాగరాజు, రాజోలి మండల అధ్యక్షులు శశి కుమార్, వెంకటాపురం మహేష్, రాజశేఖర్, రామకృష్ణ, వడ్డేపల్లి ఉపేంద్ర, నరసింహులు, శివ, రమేష్, జగ్గిరెడ్డిపల్లి ఉప్పరి నరసింహులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు.

**-కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్**




కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) గురు పౌర్ణమిని పురస్కరించుకొని తమిళనాడులో ఈ నెల 10వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి సూపర్ లగ్జరీ బస్సు 8వ తేదీన సాయంత్రం 4 గంటలకు కోరుట్ల నుండి బయలు దేరి కరీంనగర్ హైదరాబాద్ మీదుగా వెళ్ళి 9వ తేదీన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని అనంతరం 10వ తేదీన ఉదయం అరుణాచలం చేరుకొని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసి దర్శనం అనంతరం అదే రోజు రాత్రి బయలు దేరి 11వ తేదీన గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కి తిరిగి వచ్చును ఇట్టి గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు ఒక్కొక్కరికి కేవలం 5 వేల రూపాయలు పిల్లలకి ఒకొక్కరికి 3800 రూపాయలు గా సంస్థ నిర్ణయించింది అన్ని సెస్ చార్జీలు టోల్ టాక్సులు బార్డర్ టాక్స్ లు కలుపుకొని టూర్ ప్యాకేజీగా సంస్థ అతి తక్కువ ధరకే అందిస్తున్నది కావున కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని అలాగే మరిన్ని వివరాలకై 7989235379, 9963961503, 9440485576 నెంబర్లను సంప్రదించగలరు

# బీజేపీ జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన మున్నూరు కాపు సంఘం నేతలు.



మెట్ పల్లి జూలై 06 (ఉదయం విలేఖరి) ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పట్టణానికి చెందిన రాచకొండ యాదగిరి బాబు ను స్థానిక దుబ్బవాడ కు చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు తోట ప్రసాద్ దోనికెల నవీన్ దోమకొండ రమేష్ ఆగ సురేష్ ఉసికెల లక్ష్మణ్ తోట శివకుమార్ జైపాల్ జంగిటి గంగాధర్ గోల్కొండ నాగరాజు గుర్రాల రాజేష్ నునుగొండ చంద్రమోహన్ దికొండ చంద్రశేఖర్ దుమ్మటీ శంకర్ షేర్ వేణు రామ్ రెడ్డి శివన్నోళ్ళ రాజు గుర్రాల కిషన్ శిల్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు

# జన సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జన సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా రాష్ట్రీయవాది గొప్ప విద్యావేత్త భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వారి జయంతిని వేడుకలను నిర్వహించారు అలాగే ఆయన జయంతి సందర్భంగా స్థానిక ఆసుపత్రి దేవాలయం ప్రాంగణంలో వారి జ్ఞాపకార్థం మొక్కలు నాటి వారి దేశానికి పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ స్థానిక వార్డు ఇన్చార్జ్ చెట్టు పెల్లి మమత ఓం ప్రకాష్ పర్యావరణ పరిరక్షణ కమిటీ కో కన్వీనర్ సుధవేణి మహేష్ గౌడ్ జిల్లా నాయకులు ఇందూరి



తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ పోతుగంటి శ్రీనివాస్ బెక్కం అశోక్ శ్యామ్ రమేష్ పంబాల అజయ్ వార్డు ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు.





జగిత్యాల జూలై 06 (ఉదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ మార్కండేయ దేవాలయంలో విద్యానగర్ రామాలయంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల పట్టణ గీతా భవన్ లో ఇండియన్ రెడ్ క్రాస్ రోటరీ క్లబ్ జగిత్యాల వారి సహకారం తో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు జగిత్యాల పట్టణ నాయకుకులు అధిక సంఖ్యలో హాజరై రక్త దానం చేశారు జగిత్యాల పట్టణంలో శ్రీ వాల్మీకి ఆవాసంలో జగిత్యాల శాసనసభ్యులు శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా జగిత్యాల పట్టణ నాయకులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు స్థానిక టిఆర్ నగర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ధర్మపురి రోడ్డులో ఎఫ్ సి జి ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి వార్డులో గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ శరత్ రావు శ్రీలత రామ్మోహన్ రావు బద్దం లత జగన్ పిట్ట ధర్మరాజు విఘ్నేష్ బాలే శంకర్ దుమాల రాజ్ కుమార్ కుసరి అనిల్ తాజా మాజీ కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మీ జవాన్ ను సన్మానించిన మోచి సంఘం నేతలు.



మెట్ పల్లి జూలై 06 (ఉదయం విలేఖరి) దేశ రక్షణకై ఆర్మీలో 17సంవత్సరాలు దేశానికి రక్షణగా సేవలు చేసి నాసిక్కులో పదవి విరమణ చేసి ఆదివారం స్వగృహానికి విచ్చేసిన భారత జవాన్ బోర్రోల్ల రాజేష్ కు మోచి సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో పూలమాల శాలువాతో సత్కరించారు అనంతరం ఆయన సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బైరీ రాజేశ్వర్ గౌరవాధ్యక్షులు చింతకింది భూమయ్య నారాయణ సాయిచందు ప్రకాష్ శ్రీనివాస్ శోభన్ శ్యామ్ రాజేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పసి పాపను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

మెట్ పల్లి జూలై 06 (ఉదయం విలేఖరి) మానవత్వం మంట కలిసిపోయి సభ్య సమాజం నిద్రపోయేలా కోరుట్ల పట్టణంలో అన్యం పుణ్యం తెలియని ఐదేళ్ల పసిపాప ఆకుల హితీక్ష ను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు ఆదివారం విలేకరులతో ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిని పాశవిక హత్యకు గురి చేసిన మానవ మృగం ఎవరో గుర్తించి ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా చిన్నారులు ప్రజలు భయభ్రాంతులు లేకుండా జీవించే ప్రశాంతమైన సమాజం కోసం పోలీసులు శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని నేరస్తుడు ఏంతటి వాడైనా వారిని కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్



పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులైన ఆకుల రాము కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

**-18 ఏళ్ల తర్వాత మళ్లీ అదే క్లాస్ రూమ్ లో అనుభూతి.**

**-గౌతమ్ హై స్కూల్ 2006 2007 పూర్వ విద్యార్థుల సమ్మేళనం**




కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గౌతమ్ హై స్కూల్ లో 2006 2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి తెలుగు మీడియం పూర్వ విద్యార్థుల సమ్మేళనం రారాజు ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ముందుగా విద్యార్థులు తమ గురువులను సన్మానించి గౌరవాన్ని చాటుకున్నారు వివిధ రంగాల్లో స్థిరపడ్డ పాత స్నేహితులు 18 ఏళ్ల అనంతరం ఒకచోట చేరి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు ఆటలు పాటలు చిన్ననాటి అల్లరి సంఘటనలు ఆనంద కలయికలతో వేడుకలను ఉత్సాభరితంగా నిర్వహించుకున్నారు జీవిత ప్రయాణాల్లో స్నేహితుల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకున్నారు గురువుల మందలింపులు పాఠశాల మోజు చిన్నప్పటి అనుభూతులు మళ్లీ కనబడినట్లు వేదిక మారింది ఆనందంతో పాటు కొందరు భావోద్వేగాలకు లోనయ్యారు విజయలక్ష్మి అనే పూర్వ విద్యార్థిని మృతి చెందిన విషయం తెలపడం అందర్నీ కలచివేసింది ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు చివరగా ఇది ఓ మొదటిసారి కాదు ఇక్కడ నుండి కొత్తగా మొదలవుతుంది అంటూ అందరూ పాత బంధాలను మళ్లీ పదులపరుచుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు.



కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ చిలువేరి విజయ్ కుమార్ గోడికే రాములు కోట గంగాధర్ చిట్యాల పద్మ ఆలయ ఈఓ ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ బోనాల పండుగ.

**బోనం ఎత్తుకున్న జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చేదలు సత్యనారాయణ**

కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) ప్రతి సంవత్సరం ఆషాడ మాసం లో వాతావరణం అనుకూలించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి రైతులు పిల్లాపాపలు క్షేమంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకొని మొక్కలు చెల్లించుకుంటారు ఈ సందర్భంగా తేదీ 6 7 2025 ఆదివారం రోజున మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని బోనం



ఎత్తుకొని బోనాల పండుగలో పాల్గొన్న జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చేదలు సత్యనారాయణ

# జన్నారంలో మాజీ ఉప ప్రధాని వర్ధంతి

జన్నారం, జూలై 6(ఉదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని మాదిగ హక్కుల దండోరా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున జన్నారం పట్టణంలో వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని



అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు, జిల్లా నాయకులు లింగంపెల్లి రాజలింగం, ఖానాపూర్ ఇంచార్జి కె.ప్రశాంత్, మండల ఏంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి జంగం రవి, నాయకులు దుమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి ముల్కల రమేష్, జిలకర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందవద్దు యధావిధిగా యూరియా అమ్మకాలు.

**-జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి.**



కోదాడ టౌన్ జూలై 6(ఉదయం) జిల్లాలో వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని నేటి నుండి యధావిధిగా యూరియా అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నారని యూరియా వేసే సమయం రాలేదని ముందస్తుగా యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ సీజన్లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఒక్క యూరియా బస్తా అమ్మితే 30 రూపాయలు లాస్ వస్తున్నందున తాము యూరియా సరఫరా చేసే కంపెనీల పై ఒత్తిడి తెచ్చేందుకే తమ అసోసియేషన్ నాయకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశామని రైతులను కానీ ప్రభుత్వాన్ని కానీ ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. తాము తీసుకున్న నిర్ణయాన్ని.ఉపసంహరించుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, ఫెర్టిలైజర్ డీలర్స్ ఉపాధ్యక్షులు జూలకంటి రామిరెడ్డి, డీలర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తోడికోడలు మీద కోపంతో చిన్నారి హత్య



కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో శనివారం దారుణ సంఘటన చోటు చేసుకుంది ఇట్టి సంఘటనలో చిన్నారి హత్యకు గురైంది హత్య కేసును పోలీసులు ఛేదించారు సొంత పిన్ని మమతనే చిన్నారి హితీక్ష (5)ను హతమార్చినట్లు సీపీటీవీ ఫుటేజ్ ద్వారా తేల్చారు తోడికోడలు మీద కోపంతోనే మమత ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు ఆడుకుందామని చెప్పి చిన్నారిని బాత్రూంకు తీసుకెళ్లిన మమత కత్తితో పొడిచి హత్య చేసింది అనంతరం ఏం తెలియనట్లు కుటుంబ సభ్యులతో కలిసి ఏడ్చింది పోలీసులు తమదైన సైదిలో విచారణ చేపట్టగా పురోగతి సాధించినట్లు తెలుస్తోంది

# జన్మదినం సందర్భంగా నిరాశ్రయులకు అన్నప్రసాద వితరణ.

కోరుట్ల జూలై 06 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదినం సందర్భంగా 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎండి రిజ్వాన్ పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు పట్టణంలోని నిరాశ్రయులకు అన్న ప్యాకెట్లను పంపిణీ చేశారు అనంతరం రిజ్వాన్ పాషా మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని



కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీకి ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ అబ్దుల్ రహీం కాంగ్రెస్ పార్టీ వివిధ గోదార నాయకులు కార్యకర్తలు 21వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ధర్మ సంస్థాపనకే అవతారాలు.

-బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ





కోరుట్ల జూలై 06 (వుదయం ప్రతినిధి) సమాజంలో అధర్మం అవినీతి పెరిగినప్పుడు ధర్మ సంస్థాపన కోసమే భగవంతుడు అవతరిస్తాడని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 3వ రోజు ఆదివారం వైభవంగా జరిగింది పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు సమితి సమన్వయ కార్యదర్శి భోగ శ్రీధర్ దంపతులు గురు వందనం చేశారు ప్రవచనంలో భాగంగా శ్రీమహావిష్ణువు ప్రతీ అవతారంలో చాలా కాలం తమ ఉనికిని చూపారని కేవలం హిరణ్యకశిపుని సంహారానికి మాత్రమే నర్సింహావతారం అన్నారు అలాగే బలి చక్రవర్తిని అంతమొందించి ధర్మస్థాపన చేయడానికై వామనమూర్తిగా అవతరించారన్నారు మనం ఎంత ధర్మబద్ధంగా జీవిస్తున్నా 'ఆశ' అనేది మనల్ని తప్పు దారి పట్టిస్తుందన్నారు ఆశను అదుపు చేసుకోగలిగితే మన జీవితం అంతా ఆనందమయంగా ఉంటుందన్నారు వ్యాసుల వారు రచించిన అష్టాదశ మహా పురాణాలు మన నడవడికి జీవన శైలికి సూచికలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు కాగా తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సమితి శాశ్వత సభ్యులకు స్వామివారి చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ నిర్వాహకులు పిన్నంశెట్టి భానుమూర్తి అల్లాడి ప్రవీణ్ చలిగంటి వినోద్ కుమార్ గంప శివకుమార్ వనపర్తి చంద్రం పడిగెల నవీన్ దొంతుల రమేష్ పడిగెల నాగభూషణం చౌడారపు శ్రీనివాస్ ఎనగందుల రాజేంద్రప్రసాద్ కంటాల రవీందర్ శ్రీపాద నర్సింహాచారి పడిగెల పవన్ ఎనుగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకల.



కోరుట్ల జూలై 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు ఎంబేరి సత్యనారాయణ చిట్యాల లక్ష్మణ్ తేడ్డు విజయ్ పేట బాస్కర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాణి నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన రజత కవచ అలంకరణ ఉత్సవానికి హాజరైన జి ఎం ఆర్

-సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మున్సిపాలిటీ,



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన రజత కవచ అలంకరణ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. అనంతరం ఆలయ పరిధిలో గల హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. హాజరైన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, తలారి రాములు, గోపాల్, ప్రమోద్ రెడ్డి, రవి గౌడ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలి.

-సకాలంలో వర్షాలు కురవాలి రైతుల ముఖంలో చిరునవ్వు ఉండాలి.

-ఘనంగా కురుమ కులస్తుల బీరన్న బోనాలు.

-బీరన్న దేవునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.





ఖానాపురం జూలై 6( వుదయం ప్రతినిది):ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని వర్షాలు సకాలంలో కురవాలని రైతుల ముఖంలో చిరునవ్వు వెదజల్లాలని మహంకాళి బీరన్న దేవునికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేశారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని మహంకాళి బీరన్న బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి పాల్గొని కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న బోనం ఎత్తుకొని కురుమ కుల స్తులతో సందడి చేసి మహంకాళి బీరన్న దేవునికి ప్రత్యేక పూజలను కురుమ కులస్తులతో కలిసి ఎమ్మెల్యే చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్ల జగన్ మోహన్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడుపాక ఉపేందర్, కురుమ సంఘం అధ్యక్షుడు ముదురు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పోతురాజు అశోక్, నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, దేవినేని వేణుగోపాల్ రావు, గోనె రవీందర్, మూడు పుల్ సింగ్, కొండ్ల మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి రాజు, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్ కె లాల్ సాబ్, కురుమ సంఘం ముఖ్యులు మోహన్, రాజన్న, అశోక్, రాంబాబు, వెంకన్న, ప్రభాకర్, ఎర్రయ్య, రవి, కేకే, కుమార్, చిన్నన్న తోపాటు నాయకులు గ్రామస్తులు కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి : ఆగం రాజు.



కుత్బుల్లాపూర్, జులై 6,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ముఖ్య అతిథిగా ర్యాలీ బాడ్మింటన్ వారు నిర్వహిస్తున్నా ఓపెన్ టోర్నమెంట్ లో పాల్గొన్ని విజేతలకు ట్రోఫీ అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రానించాలని, క్రీడలతో శారీరక దారుడ్యాత, మానసిక ప్రశాంతతా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బద్రి, అన్వేష్, లక్ష్మినారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

-బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్



పెద్దవంగర, జూలై 6 (వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. స్థానిక సాయి గార్డెన్ లో ఆదివారం మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంపై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీమాన్ తో కలిసి వారు మాట్లాడారు. నేటి వరకు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం బాధాకరం అన్నారు. రిజర్వాయర్ పనులు పూర్తి చేయించడంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన పెద్దవంగర మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. కనీసం మండల కేంద్రంలో బస్ స్టాండ్ లేకపోవడం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల దోపిడీ, విధ్వంసం తోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, త్వరలోనే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, అర్హులైన నిరుపేదలకు ఇళ్లు ఇప్పించేందుకు పోరాడుతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఆయన ఫ్లెక్సీ కి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు ముద్దెరబోయిన రాము, కొయ్యడి ముఖేష్ గౌడ్ తో పాటు, నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయిని ఝాన్సీ రవి, నవీన్ రెడ్డి, తలారి సోమయ్య, వివిధ మండల అధ్యక్షులు రాజేష్ కుమార్, అనిల్, ఉపేందర్, మండల నాయకులు ఎండీ రహీం, శ్రీనివాస్, సందీప్, శంకర్, వెంకన్న, ఆనంద్, యాకయ్య, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ చారీ



జన్నారం,జూలై 6(వుదయం విలేకరి) జన్నారం అటవీ డివిజన్ లోని ఇందనపల్లి ఎఫ్ఆర్ఓ గా జి.శ్రీధర్ చారీ బాధ్యతలు స్వీకరించారు.ఆదివారం రోజున ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ బదిలీపై వచ్చిన నూతన ఎఫ్ఆర్ఓ శ్రీధర్ చారీ కీ ఇందనపల్లి అటవీ కార్యాలయంలో బాధ్యతలను అప్పుచెప్పారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ లక్ష్మణాచారి మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు.

# కస్తూర్బాలో ఉద్యోగాల దరఖాస్తులకు నేడే ఆఖరు

బెల్లంపల్లి, జులై06 (వుదయం ప్రతినిధి) తాండూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉద్యోగాల దరఖాస్తు ప్రక్రియ ఈ రోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. (1) అసిస్టెంట్ కుక్ , డే వాచ్ ఉమెన్ (1) స్కావెంజర్/స్వీపర్(1) పోస్టులకు గాను (కాంట్రాక్టు పద్ధతి లోపనిచేసేందుకు) అర్హత గల స్థానిక మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు 02/07/2025 నుండి 07సోమవారం సాయంత్రము వరకు మండల విద్యా వనరుల కేంద్రం ఎంఆర్సీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే శనివారం వరకు అసిస్టెంట్ కుక్ పోస్టుకు 14, డే వాచ్ వుమెన్ పోస్టుకు 46, స్వీపర్/ స్కావెంజర్ కు 03 దరఖాస్తులు వచ్చినట్లు ఎంఈఓ మల్లేశం తెలిపారు. అసిస్టెంట్ కుక్( 1 ) పోస్ట్, స్కావేంజర్/ స్వీపేర్ (1)పోస్ట్ కొరకై 7వ తరగతి ఉత్తీర్ణత, డే వాచ్ ఉమెన్ (1)పోస్ట్ కొరకై 10 వ తరగతి ఉత్తీర్ణత, దరఖాస్తు దారులు 18 నుండి 45 వయసు కల్గి వుండాలి, దరఖాస్తు చేయడానికి ఇవాళే చివరి రోజు కావడంతో అ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు కేటాయించాలి



పెద్దపల్లి జిల్లా: జులై, 6,(వుదయం) ప్రతినిధి: ధర్మపురి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలసిన అసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ మాట్లాడుతూ "ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు పత్రికలు, ఛానళ్లలో సంవత్సరాల తరబడి సేవలందిస్తున్నా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. కుటుంబ బాధ్యతల నడుమ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని పేర్కొన్నారు. రాజు యువ వికాస్, ఇందిరమ్మ ఇండ్లు, అంబేద్కర్ అభయాహస్తం వంటి పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఇంటి స్థలాలు, ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత గిరిజన జర్నలిస్టులకు చేరేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బందెల శ్రీనివాస్, ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధులు స్వామి, దేవేందర్ పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన మాలి సంఘం నాయకులు.



బెజ్జూర్ జులై 6 (వుదయం ప్రతినిధి ) బెజ్జూర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సర్దార్ పాషా ను ఆదివారం బెజ్జూరు మండల మాలి సంఘం అధ్యక్షులు ఆదే .అశోక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాలి సంఘం నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఈనెల 8 న రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవం



నాగర్ కర్నూల్. జులై 06 (వుదయం ప్రతినిధి) ఈనెల 8న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించే రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్యవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండకింది మాధవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి జాగృతి బలోపేతానికి కృషిచేస్తానని వారికోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. రెడ్లలో చాలామంది పేదవారు ఉన్నారు ఆర్థికంగా వెనుకబడిన రెడ్ల కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీదలకు సహాయ సహకారాలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన ."అన్నెబోయిన సుధాకర్"



శాలిగౌరారం, జూలై 6, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన వేముల రవలి-నగేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తుందని, మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దని, వారికి రెండో విడతలో మంజూరు చేయబడుతుందని అన్నారు. ప్రస్తుతం ముగ్గు పోసి భూమి పూజ చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఊట్కూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుర్ర లింగయ్య , వేముల రామచంద్రు, పాకాల సతీష్, వేముల గోపి, వేముల సాయి తదితరులు పాల్గొన్నారు.

# 9,10 తేదీల్లో మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్... ఎస్సై సర్దార్ పాషా.

బెజ్జూర్ జులై 6 (వుదయం ప్రతినిధి) బెజ్జూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈనెల 9 10 తేదీల్లో రెండు రోజులపాటు మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బెజ్జూరు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. బెజ్జూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల యువకులు పోలీస్ స్టేషన్లో పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు



# ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ ఎస్ నాయకులు



నారాయణపేట టౌన్ జులై 6(వుదయం ప్రతినిధి) హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను బి ఆర్ ఎస్ నాయకులు ఆదివారం కలిశారు. ఆమెను కలిసిన వారిలో బాపన్ పల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ళ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్, దామర్ గిద్ద బి ఆర్ యస్ అధ్యక్షులు జి. సుభాష్, శాసన్ పల్లి మల్లేష్ యాదవ్ లు ఉన్నారు. ఈ సందర్బంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయం లో కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చే విధంగా జాగృతి ఆధ్వర్యంలో చేపట్టే రైలు రోకో కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె నాయకులకు సూచించినట్లు వారు తెలిపారు. నారాయణ పేట్ జిల్లా లో బీసీ లు అందరూ సంపూర్ణ మద్దతు తెలపాలని,జిల్లా లో ని బీసీ లను అందరిని చైతన్య పరిచి రైలు రోకో కు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరినట్లు వారు తెలిపారు.


# రసాయన శాస్త్ర సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, జూలై 06(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో 22 మరియు 23 తేదీలలో"రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కెమికల్ అండ్ అలైడ్ సైన్సెస్ రీసెర్చ్ "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ నుజిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మానవుని నిత్యజీవితంలో రసాయన శాస్త్రం ఒక విడదీయరాని భాగం అని, పింగిళి మహిళా కళాశాల "రసాయన శాస్త్ర- అనుబంధ శాస్త్ర పరిశోధనలలో ఆధునిక సాంకేతికతల పాత్ర - ఇటీవలి పోకడలు"అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని కోరారు.

కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు జ్ఞానాన్ని, పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడా నికి కళాశాలలోని సదస్సులు ఉపయోగపడుతాయని అన్నారు.సదస్సు కన్వీనర్ డా. మల్లం అరుణ మాట్లాడుతూ టి ఎస్ హెచ్ ఈ సి సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సులో ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి, విభాగాధిపతి డా. ఎం. అరుణ, డా. ఉదయశ్రీ, డాక్టర్ బాలరాజు, డా. జ్యోతి మరియు కళాశాలఅధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతామానికేశ్వరి జన్మదినోత్సవ వేడుకలు



నారాయణపేట టౌన్ జులై 6(వుదయం ప్రతినిధి) తెలంగాణ ,కర్ణాటక రాష్ట్రం నారాయణపేట జిల్లా సరిహద్దుల్లోయానగుంది సూర్య నంది క్షేత్రం పై వెలసిన శ్రీ వీరధర్మజ మాణికేశ్వరి మాత 92 వ జన్మదినోత్సవ కార్యక్రమం ఈనెల 10 వ తేదీ గురువారం ఆషాడశుద్ధ గురుపూర్ణిమ రోజు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సూర్య నంది క్షేత్రం కార్యదర్శి శివయ్య స్వామి,ట్రస్ట్ సభ్యులు ఏవి మందిర్ బండి శివరాం రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం, అమ్మవారి పాదపూజ, సాయంత్రం ఏడు గంటలకు రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి దర్శనానికై వచ్చే భక్తులకుఅన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నారాయణపేట పగిడిమర్రి రోడ్డులో గల అమ్మవారి ఆశ్రమంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అమ్మవారి డోలారోహణ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:30 కు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

# రామప్ప రుద్రేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ జన్మదిన వేడుకలు...



జగిత్యాల జూలై 06 (వుదయం ప్రతినిధి) 13వ శతాబ్దంలో గణపతి దేవుని కాలంలో నిర్మించబడిన తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప రుద్రేశ్వర దేవాలయంలో పుట్టిన రోజు సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు సతీమణి రాధిక సంజయ్ కూతురు హార్దిక అల్లుడు రాజీవ్ మనుమరాలు ఆద్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మొహరం వేడుకలు

## బి ఫాతిమా పీర్ల మసీదుకు పోటెత్తిన భక్తులు







అందోల్ ,జులై 6(వుదయం ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం చిల్వర్ ముప్పారం మాదాపూర్ ముస్లాపూర్ గడి పెద్దాపూర్ రెడ్డిపల్లి రాంపూర్ చేవెళ్ల బైరన్ దిబ్బ వెంకట్రావు పేట్ , సంగారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని జోగిపేట్ ఆందోల్ సంగుపేట్ శివంపేట్ సింగూర్ పుల్కల్ బిజిలి పూర్ తదితర గ్రామాల్లో బి ఫాతిమా, పీర్ల మసీదుకు భక్తజనం పోటెత్తింది. భక్తులు వేల సంఖ్యలో హాజరయ్యారు.

భక్తుల రాకతో మండల కేంద్రంలో సందడి నెలకొంది.

భక్తులు మేళ తాళాలతో పెద్ద పీర్ల వివిధ ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు కొందరు బెల్లం, పుట్నాలు, గోధుమలతో తయారుచేసిన మలీజా నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. మొహరం ఉత్సవాల్లో భాగంగా చిరు వ్యాపారులు గాజులు, మిఠాయి, ఆట వస్తువుల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు వివిధ విభాగాలకు చెందిన వందమంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద





మంచిర్యాల జిల్లా జులై 6(వుదయం ప్రతినిధి)రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్. సి. సి. ఎల్.) 2024- 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్కౌట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తా ఎంపీ డాక్టర్ మల్లు రవి



వెల్దండ జులై 6 (వు దయం ప్రతినిధి)కల్వకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు అన్ని రంగాలలో వేగవంతమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అభీష్టం మేరకు రూపొందించి అభ్యున్నతి పథంలో నడిపేందుకు తన వంతు కృషిలో పెద్దపీట వేసి సంక్షేమాన్ని సుస్థిరం చేస్తానని నాగర్ కర్నూల్ ఎంపీ డా,మల్లురవి అన్నారు.ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య తదితరులు ఎంపీ మల్లురవితో అభివృద్ధి,సంక్షేమ పథకాల పనితీరుపై భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో సంయుక్తంగా ప్రణాళికలు రూపొందించి వేగవంతమైన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో గత ప్రభుత్వంలో అటక్కెకిన ప్రజా సమస్యలను గాడిలోకి తీసుకువచ్చి అత్యధిక బడ్జెట్ కేటాయింపులు చేసి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమగ్ర కార్యాచరణతో ముందుకు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలలో కార్యకర్తల,నాయకుల గెలుపు కోసం ప్రతి గ్రామలలో,తాండలలో ప్రజలను మమేకం చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతి గడపకు తీసుకెళ్ళి సైనికుడిలా పనిచేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల విద్యార్థులను ఉద్యోగాల,ఉపాధి వర్గాల వైపు అభ్యున్నతి వైపు నడిపించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.

# విశిష్ట సేవలకుగాను జిల్లా సైన్స్ అధికారి ఎస్ చలపతిరాజు ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, జులై 6(వుదయం ప్రతినిధి)కొత్తగూడెం విద్యాశాఖలో ఎన్నో ఏళ్లుగా ఉత్తమ సేవలందించి జిల్లా సైన్స్ విభాగ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన సరస్వతి చలపతిరాజు పదవీ విరమణ పొంది వేడుకలు ఈనెల 30 వ తారీఖున కొత్తగూడెం క్లబ్ నందు ఘనంగా సన్మానించబడ్డ తరుణంలో ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు జారె ఆదినారాయణ అందుబాటులో లేనందున ఆదివారం కొత్తగూడెంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంలో చలపతిరాజు కృషి మరువలేనిదని యువత భవిష్యత్ నిర్మాణం కోసం ఆయన చేసిన శ్రమ ప్రశంసనీయమన్నారు జిల్లా సైన్ విభాగం అభివృద్ధికి వారి సేవలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు అనంతరం సరస్వతి చలపతిరాజు దంపతులను ఘనంగా సన్మానించారు

# హనుమంతునిపేటలో శ్వేత హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



పెద్దపల్లి జిల్లా జులై 6(వుదయం ప్రతినిధి)పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేత హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ యాజమాన్యం సదానందం, శ్వేతలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్టేషన్ యాజమాన్యం ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమైన ఎమ్మెల్యే జారె

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్న విధానాలపై ఆరా వ్యక్తిగత సమస్యలు,స్థానిక సమస్యలు నిర్భయంగా వివరించండి



దమ్మపేట జూన్26(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వినూత్న కార్యక్రమం ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు నిర్వహించారు ఈ సందర్భంగా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ప్రజలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు ప్రయాణంలో ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వారికి ఎలా అందుతున్నాయో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు ప్రజలు స్వేచ్ఛగా భయపడకుండా తమ సమస్యలు తెలిపేందుకు ప్రోత్సహించారు. ప్రభుత్వం అందించే ఉచిత బస్సు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, విద్య, ఆరోగ్య పథకాలు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను అర్థం చేసుకునేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వివరించారు

# దేశ సమైక్యతకై ప్రాణాన్ని అర్పించిన యోధుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ



బెల్లంపల్లి, జులై06 (వుదయం ప్రతినిధి)శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప త్యాగశీలి అని బీజేపీ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు దూడపాక భారత్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐబీలో జన్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.దేశ సమైక్యతకై తమ ప్రాణాన్ని అర్పించిన యోధుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు పులగం తిరుపతి,జిల్లా చిలుముల శ్రీకృష్ణదేవరాయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు రామగౌని మహిధర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయకుమార్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ కోమండ్ల శ్రీనివాస్ సిద్ధ మల్లేష్ మాజీ వార్డు సభ్యులు దుర్గ చరన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు...

కోరుట్ల జూలై 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్ కస్తూరి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జ్ఞాపకం అందజేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు

# రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు



మధిర, జూలై 6 (వుదయం ప్రతినిధి): పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరుచేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకుఅతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు. మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన. అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు...



కుత్బుల్లాపూర్, జులై 6,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా స్వామివారికి చందన అలంకారం, లక్ష తులసి, పుష్పఅర్చన తో ఏకాదశి వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు బదరి నారాయణాచార్యులు, తిరుమల ఆగమ పండితుడు శేష సాయి, వెంకటరమణచార్యులు ఆలయ ధర్మకర్త కోలన్ శ్రీనివాస్ రెడ్డిని స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ నూతన కమిటీ సభ్యులు...



కుత్బుల్లాపూర్, జులై 6,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారదులుగా ఉండాలని, గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కస్తూరి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి జీ దామోదర్,

కోశాధికారి నర్ర రాజ్, ఉపాధ్యక్షులు డి. రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నర్రా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, దాసరి నరేష్, టి. అనంత రాములు, పి.రామనర్సింహా రెడ్డి, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరగడుపున వేప ఆకులు నమిలితే...



ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్తశుద్ధి, చర్మఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. వేప ఆకులు చేదుగా ఉంటాయన్న విషయం అందరికి తెలిసిందే. కానీ వీటి ఆకుల ప్రయోజనం అంతా ఇంతా కాదు. కానీ వేప ఆకులు రక్తాన్ని శుభ్రపరచడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఒక వరం అని నిపుణులు పదేపదే చెబుతున్న మాట. వేప ఆకులు రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. అందువల్ల ఖాళీ కడుపుతో వేప ఆకులు తినడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఆయుర్వేదం ప్రస్తావించింది. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్త శుద్ధి, చర్మ ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. కడుపు, కాలేయం, జీర్ణక్రియ, చర్మంపై దీని ప్రభావం ఎంతగానో ఉంటుందని చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం.. వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ-వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 3-4 లేత వేప ఆకులను నమిలి తింటే, అది కడుపులోని అన్ని రకాల హానికరమైన కీటకాలను చంపుతుంది. అంతేకాకుండా మీకు గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే మీరు వేప ఆకులను తినవచ్చు. దీనిని తినడం వల్ల అనేక రకాల కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. వేప ఆకులలో కనిపించే రసం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం వారికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులలో ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్లు, టెర్పెనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అంశాలు ఉంటాయి. అవి శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది కణజాలం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. వేప ఆకులు శరీర కణాలను ఇన్సులిన్‌కు సున్నితంగా చేస్తాయి. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయి సమతుల్యంగా ఉంటుంది. అంటే డయాబెటిస్ రోగులు ప్రతిరోజూ ఈ ఆకులను నమిలితే వారి రక్తంలో చక్కెర ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది. వేప ఆకులు చర్మం, రక్తం నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. ఇది శరీరంలో ఉన్న అన్ని విషాలను తొలగిస్తుంది. దీని కారణంగా చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. మొటిమలు ఉన్నవారు వేప ఆకులను వారి దినచర్యలో చేర్చుకోవచ్చు. వేప తినడం జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీని కారణంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. వేప కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల దంతాల కుహరాల నుండి ఉపశమనం లభిస్తుంది. అవి నోటి పరిశుభ్రతకు కూడా సహాయపడతాయి. వేప ఆకులను నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. చిగుళ్ల వాపు తగ్గుతుంది. దంతాలు బలపడతాయి.

## ఈ సీజనల్ పండుతో ఎన్నో లాభాలు..



అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు చెబుతారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జోనోసిస్ డే వేడుకలు



ధర్మపురి జూలై 6(వుదయం విలేఖరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జోనోసిస్ డే ను పురస్కరించుకుని స్థానిక పశు వైద్యశాల నందు వెటర్నరీ డా. వేణు గోపాల్, ఏడి నరేష్, మరియు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు కోశాధికారి వప్పుల శ్రీనివాస్,జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ మోహన్,రంగ హరినాథ్,కట్ట శ్రీహరి,ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య,ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్,అప్పల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారిణి.. ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..



ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తిప్పతీగ.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగతో జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ ను తయారు చేస్తారు. తిప్పతీగను ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని శక్తివంతమైన ఔషధ మొక్కగా అభివర్ణిస్తారు. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందించి.. మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. అలాగే.. తిప్పతీగలోని ఔషధ గుణాలు.. మధుమేహం, చర్మవ్యాధులు, కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి. తిప్ప తీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి.. ఇవి తరచుగా వచ్చే దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడతాయి..

తిప్పతీగ తీసుకోవడం ద్వారా ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం లభిస్తుంది.. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. డయాబెటిస్ కూడా తిప్పతీగ మంచిగా పనిచేస్తుంది. దీని జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది. తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. తిప్పతీగ కషాయాన్ని ఉదయాన్నే తాగితే చాలా మంచిది.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## బిజినెస్

### 9 నెలలుగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది..

# రికార్డు స్థాయికి భారత్!

### యూఎస్‌పై ప్రతీకార సుంకాలను విధించాలి




అమెరికా టారిఫ్ చర్యలపై భారత్ ఎట్టకేలకు స్పందించింది. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీఓ) నిబంధనల కింద అమెరికాపై ప్రతీకార డ్యూటీలను విధించాలని ప్రతిపాదించింది. ఆటోమొబైల్ రంగంపై రక్షణ చర్యల పేరుతో అమెరికా విధించిన టారిఫ్‌లపై తాజాగా ప్రతిస్పందించింది. 26 మార్చి 2025 నుండి భారతదేశం నుంచి ప్యాసింజర్ వాహనాలు, లైట్ ట్రక్కులు, నిర్దిష్ట ఆటో భాగాలపై 25 శాతం అడ్ వాలోరెమ్ టారిఫ్‌ను విధించింది, ఇవి మే 3 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తాయని భారత్ పేర్కొంది. ముఖ్యంగా జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ అండ్ టారిఫ్ (గాట్) 1994, సేఫ్‌గార్డ్స్ అగ్రిమెంట్‌కు విరుద్ధంగా ఉన్నాయని వాదిస్తోంది. ఈ టారిఫ్‌లతో భారతదేశం నుంచి యూఎస్‌కు వెళ్లే సుమారు 2,895 మిలియన్ డాలర్ల వార్షిక ఎగుమ తులను ప్రభావితం చేస్తాయని అంచనా. ఈ టారిఫ్‌లపై చర్చల కోసం యూఎస్‌తో సంప్రదింపులు జరపాలని డబ్ల్యూటీఓను భారత్ కోరింది. దీనిపై అమెరికా స్పందించాల్సి ఉంది.

### ఎల్ఐసీ నుంచి రెండు కొత్త బీమా పథకాలు



దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ కొత్తగా రెండు ప్లాన్లను ఆవిష్కరించింది. నవ జీవన్ శ్రీ, నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం ప్లాన్లను అందుబాటులోకి తెచ్చినట్టు ఆ ప్రభుత్వ రంగ సంస్థ శుక్రవారం వెల్లడించింది. రెండూ నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివి డ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్ స్కీములని పేర్కొంది. ఈ ప్లాన్లు జులై 4 నుంచి 2026 మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. "ఈ రెండు పథకాలు పాలసీదారుల పెట్టుబడికి భద్రతతో పాటు స్థిరమైన వడ్డీ లాభాలు కోరుకునే వారికి అనుకూలంగా ఉంటాయి. జీవిత బీమా రక్షణ కూడా అందిస్తాయి. ఈ పాలసీలో నెలకు రూ.10వేల చొప్పున 10 ఏండ్ల పాటు దాదాపు రూ.11 లక్షలు చెల్లిస్తే.. పాలసీ టర్మ్‌ను 20 ఏండ్లు ఎంచుకుంటే.. దాదాపు రూ.26 లక్షల మొత్తం చేతికి రానుందని అంచనా. నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం ఒకేసారి మొత్తం ప్రీమియం చెల్లించగలిగే వారికి ఇది ఉత్తమ ఎంపిక. 30 రోజుల వయసు నుంచీ 60 ఏండ్ల వరకు ఉన్న వ్యక్తులు ఈ పాలసీకి అర్హులు. మెచ్యూరిటీ వయసు 18 ఏండ్ల నుంచి గరిష్టంగా 75 ఏండ్ల వరకు ఉండొచ్చు. పాలసీ వ్యవధి కనిష్టంగా ఐదేండ్లు, గరిష్టంగా 20 ఏండ్ల వరకు ఉండేలా డిజైన్ చేశారు. కనీస హామీ మొత్తం రూ.1 లక్ష కాగా.. గరిష్ట పరిమితి ఉండదు." అని ఎల్ఐసీ తెలిపింది.



ప్రపంచంలో అత్యధిక ఫారెక్స్ నిల్వలు కలిగిన నాల్గవ దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారతదేశం కంటే ముందు ఉన్నాయి. భారతదేశ కేంద్ర బ్యాంకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇలాంటి గణాంకాలను విడుదల చేసింది. మరోవైపు, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు భారీగా పెరిగాయి. భారతదేశం గత 9 నెలలుగా ఎదురుచూస్తున్న రోజు చివరకు రానే వచ్చింది. అక్టోబర్ 2024 తర్వాత మొదటిసారిగా, దేశ ఫారెక్స్ నిల్వలు 700 బిలియన్ డాలర్లను దాటాయి. జీవితకాల గరిష్ట రికార్డును బద్దలు కొట్టడానికి భారతదేశానికి ఇంకా 2 బిలియన్ డాలర్లు అవసరం. మునుపటి విదేశీ మారక నిల్వలలో 1 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ తగ్గుదల లేకపోతే ఈ అంతరం ఇంకా తక్కువగా ఉండేది. ఈ ఏడాది భారతదేశ విదేశీ మారక నిల్వలు 58.39 బిలియన్ డాలర్లు పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే ప్రపంచంలోని చాలా దేశాల వద్ద ఇంత మొత్తం విదేశీ మారక నిల్వలు లేవు. ప్రపంచంలో అత్యధిక ఫారెక్స్ నిల్వలు కలిగిన నాల్గవ దేశం భారతదేశం. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారతదేశం కంటే ముందు ఉన్నాయి. దేశ కేంద్ర బ్యాంకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ గణాంకాలను విడుదల చేసింది. =దీ× డేటా ప్రకారం, దేశ ఫారెక్స్ నిల్వలు వి700 బిలియన్లను దాటాయి. జూన్ 27తో ముగిసిన వారంలో, ఇది వి4.84 బిలియన్లు పెరిగి వి702.78 బిలియన్లకు చేరుకుంది. అన్నింటికంటే, అక్టోబర్ 2024లో, భారతదేశ ఫారెక్స్ నిల్వలు వి700 బిలియన్లను దాటినట్లు కనిపించింది. అంటే దేశ ఫారెక్స్ నిల్వలు 9 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అయితే, దేశ ఫారెక్స్ నిల్వల ఆల్-టైమ్ హై రికార్డును బద్దలు కొట్టడానికి వి2 బిలియన్లకు పైగా అవసరం. దీనిని వచ్చే వారం దాటవచ్చు. సెప్టెంబర్ 2024 చివరి నాటికి విదేశీ మారక నిల్వలు ఆల్-టైమ్ హై వి704.88 బిలియన్లకు చేరుకున్నాయి. మునుపటి వారంలో, విదేశీ మారక నిల్వలు వి1.01 బిలియన్లు తగ్గి వి 697.93 బిలియన్లకు చేరుకున్నాయి. మరోవైపు, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు భారీగా పెరిగాయి. జూన్ 27తో ముగిసిన వారంలో ఈ నిల్వలలో అతిపెద్ద భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 5.75 బిలియన్ డాలర్లు పెరిగి, 594.82 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ శుక్రవారం(జూలై 04) తెలిపింది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉంచిన యూరో, పౌండ్, యెన్ వంటి యుఎస్ కాని యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది. దీంతో పాటు, జూన్ 27తో ముగిసిన వారంలో బంగారు నిల్వలు 1.23 బిలియన్ డాలర్ల తగ్గుదలను చూశాయని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. ఆ తర్వాత దేశ బంగారు నిల్వలు 84.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఎస్‌డిఆర్ 158 మిలియన్ డాలర్లు పెరిగి 18.83 బిలియన్ డాలర్లకు చేరుకుందని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. దీనితో పాటు, ఐఎంఎఫ్ వద్ద భారతదేశ నిల్వలు కూడా 176 మిలియన్ డాలర్లు పెరిగి 4.62 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## భారత మార్కెట్లకు అమెరికా సంస్థ టోకరా

భారత స్టాక్ మార్కెట్లలోని లొసుగులను ఆధారంగా చేసుకొని అమెరికా ట్రేడింగ్ సంస్థ జెన్ స్ట్రీట్ భారత మార్కెట్లో భారీ మొత్తాన్ని టెక్నికల్‌గా కొల్లగొట్టింది. ఎట్టకేలకు ఇది బయట పడటంతో ఆ సంస్థ భారత మార్కెట్లలో పాల్గొనకుండా సెబీ నిషేధం విధించింది. అదే విధంగా జెన్‌స్ట్రీట్ సంపాదించిన లాభం మొత్తాన్ని ఎస్క్రో అకౌంట్స్‌లో జమ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా క్యాష్ మార్కెట్లలో షేర్ల ధర స్వల్ప పెరుగుదల కూడా షేరు ఆప్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అదే విధంగా మార్కెట్ సూచీల్లో భాగమైన షేర్ల ధరలు క్యాష్, ఫ్యూచర్స్‌లో పెరిగినా లేదా తగ్గినా సదరు ఇండెక్స్ ఆప్షన్స్ విలువలో ఎక్కువ మార్పులు చోటు చేసుకొంటాయి. ఈ విషయాన్ని గ్రహించిన జెన్ స్ట్రీట్ పలు వ్యూహాలతో భారత మార్కెట్లో ట్రేడింగ్ చేసింది.




మోసపూరిత ఈ ట్రేడింగ్‌ల కోసం భారత్‌లో జెన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ లిమిటెడ్, జెన్ స్ట్రీట్ ఇండియా ట్రేడింగ్ ప్రయివేటు లిమిటెడ్, జెన్ స్ట్రీట్ ఆసియా ఎల్ఎల్‌సీ అనే సంస్థలను రిజిస్టర్ చేసింది. ఒక కంపెనీ షేర్లను పెంచడం, తగ్గించడం చేసి దాని ఆధారంగా ఆప్షన్స్ సూచీల్లో ట్రేడింగ్ చేసి భారీగా కొల్లగొట్టింది. ఈ విధంగా 2023 జనవరి నుంచి 2025 మార్చి 31 వరకు రూ.43,289 కోట్ల లాభాలను సంపాదించింది. కేవలం 21 రోజుల్లో రూ.4,843 కోట్ల ఆదాయాలను సంపాదించిందని సెబీ ప్రాథమికం గా గుర్తించింది. 2024 జనవరి 17వ తేదీ సహా మరో 14 బ్యాంక్ నిఫ్టీ ఎక్స్‌పైరీ డేట్లలో జెన్ స్ట్రీట్ అనుసరించిన విధానాలను సెబీ విశ్లేషించి.. ఈ మోసాన్ని గుర్తించింది. ఒక సంస్థ క్యాష్, ఫ్యూచర్ మార్కెట్లలో ఆర్డర్లు పెట్టడం, లావాదేవీలు చేయడం చేస్తుంటే.. అదే సమయంలో మరో సంస్థ ఆప్షన్స్ మా ర్కెట్లో దానికి అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించేదని సెబీ విశ్లేషించింది.

# రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ..
# రెండో భారతీయుడిగా గిల్ రికార్డు

టెస్టు సారథిగా తొలి సిరీస్‌లోనే చెరిగిపోని ముద్ర వేస్తున్నాడు శుభ్‌మన్ గిల్ క్రీడా దిగ్గజాలను ఆశ్చర్యపరుస్తూ.. అభిమానులను ఆనందంలో ముంచెత్తుతూ టీమిండియా కెప్టెన్‌గా కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాడీ యువకెరటం. లీడ్స్‌లో శతకంతో సారథిగా తాను నూరుపాళ్లు న్యాయం చేస్తానని చాటిన అతడు.. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులోనూ విధ్వంస రచన కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ తొలి ఇన్నింగ్స్‌లో ద్విశతకంతో చెలరేగిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో కదం తొక్కాడు. లంచ్‌కు ముందు క్రీజులోకి వచ్చిన గిల్.. క్లాస్ బ్యాటింగ్‌తో జట్టు ఆధిక్యాన్ని పెంచుతూనే వ్యక్తిగత మైలురాయికి చేరువయ్యాడు. బషీర్ ఓవర్లో సింగిల్ తీసి మూడంకెల స్కోర్‌కు చేరువయ్యాడు. దాంతో, ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, సెంచరీ బాదిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. సునీల్ గవాస్కర్ 1971లో మొదట ఈ ఫీట్ సాధించాడు. మొత్తంగా ఆటగాడిగా ఈ ఘనత సొంతం చేసుకున్న తొమ్మిదో ఆటగాడిగా ప్రిన్స్ నయా చరిత్ర లిఖించాడు. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీతో విరుచుకుపడగా భారత జట్టు మ్యాచ్‌పై పట్టుబిగించింది. లంచ్ తర్వాత రిషభ్ పంత్(61)తో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన గిల్.. అనంతరం రవీంద్ర జడేజా(25)తో 68 రన్స్ జోడించాడు.



దాంతో, టీ సెషన్‌కు భారత్ నాలుగు వికెట్ల నష్టానికి 304 రన్స్ చేసింది. 484 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. దాంతో,



టీ సెషన్‌కు భారత్ నాలుగు వికెట్ల నష్టానికి 304 రన్స్ చేసింది. 484 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

### 'మేం టికెట్ కొనిస్తాం.. భారత్‌కు పంపించేయండి': ప్రసిద్ధ్‌పై నెట్టింట విమర్శలు

ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. 13 ఓవర్లు వేసిన ప్రసిద్ధ్ 72 పరుగులు ఇచ్చాడు. షార్ట్ పిచ్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు పరీక్ష పెడదామని భావించిన టీమ్‌ఇండియా వ్యూహం ఫలించలేదు. ఇంగ్లాండ్ బ్యాటర్ జేమీ స్మిత్ ఎదురు దాడికి దిగాడు. అతడు భారీ శతకం చేయడానికి ఓ రకంగా ప్రసిద్ధ్ బౌలింగ్ కారణమని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు వస్తున్నాయి. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ప్రసిద్ధ్ ఐదు వికెట్లు తీసినా ఆరు రన్‌రేట్‌తో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 220 పరుగులు సమర్పించాడు. దీంతో లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రసిద్ధ్‌ను ఆడించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అందులో కొన్ని కామెంట్లు ఇవీ.. "ఇలా అంటున్నందుకు క్షమించాలి.. 35 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ కూడా చాలా అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ప్రసిద్ధ్ కంటే ఇంగ్లిష్ పిచ్‌లపై భువీ ఇంకా బాగా వేయగలడేమో" "అర్ష్‌దీప్ సింగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ మాత్రం వరుసగా టెస్టులు ఆడేస్తున్నాడు. ఓవర్‌లో ఆరు బంతులు బౌండరీలు పోతున్నాయి. ఇలాంటి సెలక్షన్ చూస్తుంటే వింతగా అనిపిస్తోంది" "సాధారణంగా విరాట్ కోహ్లీని రన్ మెషీన్ అంటారు. ఇక్కడ ఇంగ్లాండ్‌కు ప్రసిద్ధ్ రన్ మెషీన్‌లా మారినట్లుంది. ప్రసిద్ధ్ భారత వెర్షన్ హారిస్ రవూఫ్" "ప్రసిద్ధ్ కృష్ణను వెంటనే భారత్‌కు పంపించండి. కావాలంటే నేను బిజినెస్ క్లాస్ టికెట్‌ను స్పాన్సర్ చేస్తా. దయచేసి టెస్టుల్లో మళ్లీ నువ్వు ఆడొద్దు"



## స్పోర్ట్స్

### ఇంగ్లండ్‌పై 52 బంతుల్లోనే సెంచరీ.. చరిత్ర సృష్టించిన వైభవ్..!



భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి చరిత్ర లిఖించాడు. పద్నాలుగేళ్లకే ఐపీఎల్‌లో 35 బంతుల్లోనే శతకంతో రికార్డులు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు.. ఈసారి ఇంగ్లండ్‌పై తన ప్రతాపం చూపించాడు. అండర్ -19 జట్టు తరఫున ఆడుతున్న ఈ కుర్రాడు శుక్రవారం 52 బంతుల్లోనే సెంచరీతో చెలరేగాడు. నాలుగో వన్డే మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు బౌలర్లపై ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడిన వైభవ్ మూడంకెల స్కోర్‌తో గర్జించాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో వేగవంతమైన సెంచరీతో వార్తల్లో నిలిచిన వైభవ్.. విదేశీ గడ్డపై కూడా పరుగుల వరద పారిస్తున్నాడు. ఇంగ్లండ్ అండర్ -19 జట్టుతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న ఈ హిట్టర్ శుక్రవారం తన విధ్వంసాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ 52 బంతుల్లోనే శతకంతో తన సత్తా ఏంటో మరోసారి ప్రపంచానికి చాటాడు. కేవలం 78 బంతుల్లోనే 143 రన్స్‌తో భారత్‌కు భారీ స్కోర్ అందించాడీ యువకెరటం. అతడి విధ్వంసానికి పాకిస్థాన్ బ్యాటర్ కమ్రాన్ గులామ్ పేరిట ఉన్న రికార్డు తుడిచిపెట్టుకుపోయింది.

**రెండో వేగవంతమైన శతకం**

పన్నెండు ఏళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం. ఐపీఎల్‌లో వేగవంతమైన సెంచరీ బాదిన వాళ్లలో క్రిస్ గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న రోజుల్లో గేల్ 30 బంతుల్లోనే శతకగర్జన చేశాడు. 35 బంతుల్లోనే వంద కొట్టేసిన వైభవ్ రెండో స్థానం సొంతం చేసుకున్నాడు. యూసుఫ్ పఠాన్, డేవిడ్ మిల్లర్‌లు కూడా ఫాస్టెస్ట్ సెంచరీ వీరుల జాబితాలో ఉన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఇవి ఇమ్యూనిటీని దెబ్బతీస్తాయట!

కరోనా వచ్చాక అందరిలో ఆరోగ్య స్పృహ పెరిగింది. వైరస్ బారిన పడకూడదని రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. జీవనశైలితో పాటు ఆహారపుటలవాట్లలోనూ మార్పులు చేసుకుంటున్నాం. అయితే ఈ క్రమంలో మనం రోజూ తీసుకునే కొన్ని పదార్థాలు ఇమ్యూనిటీని పెంచడానికి బదులు తగ్గిస్తాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. తద్వారా మనకు తెలియకుండానే వివిధ రకాల అనారోగ్యాలు మనపై దాడిచేసే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి అలాంటి పదార్థాల్ని ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు. ఇంతకీ అవేంటంటే..! కరోనా వచ్చాక అందరిలో ఆరోగ్య స్పృహ పెరిగింది. వైరస్ బారిన పడకూడదని రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. జీవనశైలితో పాటు ఆహారపుటలవాట్లలోనూ మార్పులు చేసుకుంటున్నాం. అయితే ఈ క్రమంలో మనం రోజూ తీసుకునే కొన్ని పదార్థాలు ఇమ్యూనిటీని పెంచడానికి బదులు తగ్గిస్తాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

తద్వారా మనకు తెలియకుండానే వివిధ రకాల అనారోగ్యాలు మనపై దాడిచేసే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి అలాంటి పదార్థాల్ని ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు. ఇంతకీ అవేంటంటే..! చక్కెర మితంగా! చక్కెర మితంగా! చక్కెర మితంగా! ఇమ్యూనిటీని తగ్గించే పదార్థాల్లో ఇది ముందుంటుంది. అయితే మనసును తృప్తి పరచుకోవడం కోసం ఎప్పుడో ఒకసారి మితంగా తింటే పర్లేదు..

కానీ మోతాదు మించితే మాత్రం దీర్ఘకాలిక అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తరచూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా శరీరంలో ట్యూమర్ నెక్రోసిస్



ఫ్యాక్టర్-ఆల్ఫా, సి-రియాక్టివ్ ప్రొటీన్, ఇంటర్ల్యూకిన్-6 లాంటి ఇన్ఫ్లమేటరీ ప్రొటీన్లు తయారవుతాయి. ఇవి రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అంతేకాదు.. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా క్షీణిస్తుంది. దీని ప్రభావం జీవక్రియల పనితీరుపై పడుతుంది.

ఎన్ని మసాలాలు దట్టించినా ఉప్పులేని కూరలు, వంటకాలు నాలుకకు అంటవంటారు. మన వంటగదిలో ఉప్పుకున్న ప్రాధాన్యం అటువంటిది మరి! అయితే ఉప్పును తగినంత వాడితే ఎన్ని లాభాలున్నాయో.. అతిగా వాడితే అన్నే నష్టాలున్నాయంటున్నారు నిపుణులు.

ఉప్పును అధికంగా తీసుకోవడం వల్ల వివిధ అనారోగ్యాల బారిన పడి ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ముఖ్యంగా ఉప్పు ఎక్కువగా దట్టించి తయారుచేసే చిప్స్, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్, జంక్‌ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల థైరాయిడ్, పేగుల్లో ఇన్ఫెక్షన్/వాపు.. వంటి సమస్యలొస్తాయట! కాబట్టి దీన్ని ఎంత అవసరమో అంతే తీసుకోవడం మంచిది. అధిక ఉష్ణోగ్రతల వద్ద తయారుచేసిన వంటకాలు, మసాలాలు దట్టించిన పదార్థాలను తీసుకోవడం వల్ల నాలుకకు రుచి తప్ప ఎలాంటి ప్రయోజనముండదంటున్నారు నిపుణులు. అంతేకాదు వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు, కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఫలితంగా రోగనిరోధక శక్తి క్షీణించి.. లేనిపోని అనారోగ్యాలు చుట్టుముడతాయట!

కాఫీ, టీలలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు కెఫీన్ అధికంగా ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే మాత్రం రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం తప్పదంటున్నారు నిపుణులు. వీటితో పాటు శీతల పానీయాలు, శక్తినిచ్చే పానీయాలు (ఎనర్జీ డ్రింక్స్) కూడా దూరం పెట్టమంటున్నారు. వీటిలోనూ కెఫీన్, చక్కెర, ఆర్టిఫీషియల్ స్వీట్‌నర్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కూడా ఇమ్యూనిటీని దెబ్బతీస్తాయి. అందుకే కాఫీ/టీ వంటివి తాగకుండా ఉండలేని వారు రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు చాలంటున్నారు. 'ఒమేగా-6'కి బదులుగా! 'ఒమేగా-6'కి బదులుగా! 'ఒమేగా-6'కి బదులుగా! సన్‌ఫ్లవర్, మొక్కజొన్న, సోయాబీన్.. వంటి నూనెల్లో ఒమేగా-6 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొ-ఇన్‌ఫ్లమేటరీ ప్రొటీన్లు తయారవుతాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలహీన పరుస్తాయి. అందుకే వీటికి బదులుగా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు, నట్స్, గింజలు.. వంటివి తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వీటిలోని %ఐనూ, జుూా% శరీరంలోని వాపును తగ్గించి రోగనిరోధక వ్యవస్థను పటిష్ట పరుస్తుందట!

## ఈ కాయలు కనిపిస్తే అసలు వదలకండి...



లసోరా ఫ్రూట్ గురించి మీరు ఎప్పుడైనా విన్నారా ఇవి రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ కనిపిస్తూ ఉంటాయి రోడ్డు పక్కన ఉండే చెట్లు మొత్తం పండ్లతో నిండి ఉంటుంది. ఈ చెట్టు గురించి మనలో చాలా మందికి తెలియదు రోడ్డు పక్కన కనిపించినా ఏదో పిచ్చి మొక్క అని భావిస్తారు. కానీ ఈ చెట్టు పండ్లలో ఎన్నో పోషకాలు ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి.వీటిని నక్కెర కాయలు అని కూడా పిలుస్తారు ఆయుర్వేదంలో ఎక్కువగా వాడతారు. జ్వరం వచ్చిన తలనొప్పి వచ్చినా జీర్ణ సమస్యలు వచ్చినా ఊపిరి తిత్తులకు సంబంధించి సమస్యలు వచ్చినా ఆయుర్వేదంలో ఎక్కువగా నక్కెర కాయలను వాడతారు. చాలా తియ్యగా ఉండే ఈ పండ్ల నుంచి తెల్లటి జిగురు బయటికి వస్తుంది. వీటిలో యాంటీ అల్సర్ సైటో ప్రొటెక్ట్ లక్షణాలు ఉండటం వలన ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు అల్సర్ సమస్యలు తగ్గించడానికి సహాయ పడుతుంది. నక్కెర కాయలు ఎండబెట్టి నిల్వ చేసుకోవచ్చు ఇలా ఎండిన నక్కెర కాయలను ఆయుర్వేద మందులలో ఎక్కువగా వాడతారు. కాబట్టి ఈ చెట్టు కనిపిస్తే ఈ కాయలను అసలు వదలద్దు.

## మెంతి కూర తింటే ఆ సమస్యలు రావట...!



మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి మనం తీసుకొనే డైట్ లో కచ్చితంగా ఆకు కూరలు ఉండాలి. ఆకుకూరల్లో మెంతికూరను చాలామంది తినడానికి ఇష్టపడరు ఎందుకంటే మెంతికూర కాస్త చేదుగా ఉంటుంది. అయితే మెంతి కూర లో ఎన్నో పోషకాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి

ఈ విషయం మనలో చాలా మందికి తెలియక మెంతికూరను తినరు. ఇప్పుడు చెప్పే ప్రయోజనాలు తెలుసుకుంటే కచ్చితంగా తినటం అలవాటు చేసుకుంటారు. డయాబెటిస్ ఉన్నవారు మెంతి కూర తింటే మంచి ఔషధంగా పనిచేస్తుంది. డయాబెటిస్ ఉన్న వారు వారంలో మూడు సార్లు మెంతుకూర తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంతేకాకుండా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కాబట్టి బరువు తగ్గాలని అనుకొనే వారికి కూడా మెంతికూర చాలా బాగా సహాయపడుతుంది.

ఈ మధ్యకాలంలో రక్తహీనత సమస్యతో బాధపడే వారి సంఖ్య చాలా ఎక్కువ అయింది. మెంతికూరలో ఐరన్ సమృద్ధిగా ఉండటం వలన మెంతికూరను వారంలో మూడు సార్లు జ్యూస్ రూపంలో లేదా కూర రూపంలో ఏ విధంగా తీసుకున్న మంచి ఫలితం వస్తుంది. విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వలన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ప్రతిరోజు మెంతి కూరను నీటిలో 5 నుంచి 6 గంటలు నానబెట్టి ఆ నీటిని తాగితే గుండెకు సంబంధించిన సమస్యలు ఉండవు.

## నిద్రలేమితో బాధపడుతున్నారా..?



చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతుంటారు. అందుకు కారణాలు కూడా చాలా ఉన్నాయి. మానసిక ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాల వల్ల చాలా మందికి ఈ సమస్య ఉంటుంది. అయితే ఆరోగ్యానికి పోషక ఆహారం ఎంత ముఖ్యమో నిద్ర కూడా అంతే ముఖ్యం. నిద్ర సరిగ్గా లేనివారికి ఎన్నో అనారోగ్య సమస్యలు దరి చేరుతాయి. అదే విధంగా నిద్రలేకపోవడం వల్ల చేసే పనుల్లో ఏకాగ్రత తగ్గిపోతుంది. ఉత్సాహం ఉండదు. ఇవే కాదు సరైన నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. అయితే కొన్ని పదార్థాలు తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. మంచి నిద్ర పోవడానికి ఈ పదార్థాలు నిద్రపోయే ముందు తీసుకుంటే మంచిదంటున్నారు. మరి అవి ఎలాంటివో చూద్దాం.

అరటిపండు:అరటి పండు వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇందులో విటమిన్ బి6 ఉంటుంది. దీని కారణంగా మెలటోనిన్ హార్మోన్ పెరుగుతుంది. దీంతో మెదడుకు నిద్ర పోవాలనే సిగ్నల్స్ ని పంపిస్తుంది. దీని వల్ల మీరు హాయిగా నిద్ర పోవచ్చు.

బాదం:బాదం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదం తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తి నుండి డయాబెటిస్ వరకు ఎన్నో ప్రయోజనాలని పొందవచ్చు. ప్రతి రోజు నిద్ర పోవడానికి ముందు మూడు నుండి నాలుగు బాదంలను తినడం వల్ల మంచి నిద్ర వస్తుంది. బాదంలో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది మజిల్స్ రిలాక్స్‌గా ఉంచుతుంది. దీంతో మీరు మంచి నిద్ర పోయేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

పాలు, గసగసాలు:రాత్రుల్లో సరైన నిద్ర లేనివారికి మంచి నిద్రపోయేందుకు పాలు, గసగసాలు ఎంతగానో ఉపయోగపడతాయంటున్నారు. పాలల్లో కొద్దిగా గసగసాలు వేసుకుని నిద్రపోవడానికి అరగంట ముందు తాగితే ఒత్తిడి, నీరసం పూర్తిగా తగ్గిపోయి మంచి నిద్ర వస్తుంది. ఇవి నిద్రలేమికి ఎంతగానో ఉపయోగపడతాయి.

## నలభై దాటితే..?



బాధ్యతలంటూ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తారు. పోషకాహారాన్ని తీసుకోరు. తగినంత వ్యాయామం చేయరు. దాంతో బరువు పెరుగుతారు. దీనివల్ల మరిన్ని సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి వ్యాయామం మొదలుపెట్టాలి. విటమిన్ లోపం ఏ వయసులోనైనా రావొచ్చు. నలభైల్లో పడిన తర్వాత విటమిన్ డి లోపం ఏర్పడితే ఎముక సాంద్రత తగ్గి అది ఆస్టియోపోరోసిస్‌కు దారితీయొచ్చు. అంతేకాదు ఆందోళనా, కాలానుగుణంగా వచ్చే ఇబ్బందులూ ఎదురుకావొచ్చు. అలాగే ఐరన్, రైబోఫ్లావిన్, విటమిన్-బి తక్కువ కాకుండా చూసుకోవాలి. కొందరు రాత్రిపూట చాలా ఆలస్యంగా భోజనం చేస్తుంటారు. ఈ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకోవాలనుకుంటుంది. అలాంటప్పుడు పిండి పదార్థాలు దండిగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే అది అరగడానికి చాలా సమయం పడుతుంది. కొందరిలో అరగదు కూడా. దాంతో బరువు పెరుగుతారు. మరో విషయం.. నలభై దాటిన వారు బరువు తగ్గడం కాస్త కష్టమే.

## సహజంగా గర్భం ఇలా పొందండి..??



నేటి సమాజంలో గర్భధారణ పొందాలంటే మాత్రలు వాడాల్సిందే. అయితే సహజంగా గర్భధారణ పొందాలంటే ఈ చిట్కాలను వాడండి. అయితే సాధారణంగా, మహిళలకు రుతు అంతరం 26-28 రోజులు. క్రమరహిత రుతుస్రావం ఉన్న వ్యక్తులు ఈ కాలంలో మార్పు చేయవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. బిడ్డ కావాలనుకునే వారు అండోత్సర్గము వంటి రుతుస్రావం సమయంలో ఫలదీకరణం చేయవలసి వస్తే గర్భం పొందగలుగుతారని అన్నారు. ఇక దీని కోసం అండోత్సర్గము క్యాలెండర్ విధానంను అనుసరించాలన్నారు. అయితే 14 రుతుస్రావం జరిగిన 14 వ రోజు మీ అండోత్సర్గము సమయం అని అన్నారు. ఇక ఆధునిక జీవనశైలి కొంతమందికి ధూమపాన వ్యసనాన్నికి అలవాటు పడ్డారు. అయితే ఇది స్త్రీ, పురుషుల పునరుత్పత్తి సామర్థ్యంపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. అంతేకాదు.. మద్యం, ధూమపానం వంటిది, పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇక మీరు పిల్లల కోసం ప్రయత్నిస్తుంటే మద్యం తాగకపోవడమే మంచిదని అంటున్నారు. అంతేకాదు.. మహిళలు ఇంకా గర్భం కోరుకుంటే, మద్యం తాగకపోవడమే మంచిది అంటున్నారు. అంతేకాదు.. నిద్ర అలవాట్లు కూడా మీ పునరుత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయని అన్నారు. ఇక రాత్రిపూట సరిగా నిద్రపోని, తక్కువ నిద్రపోయే పురుషులు పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఆహారం కూడా అంతే ముఖ్యం అని అంటున్నారు. అయితే ఈ సమయంలో జంక్ ఫుడ్స్, శీతల పానీయాల నుండి దూరంగా ఉండాలని చెబుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారం విధానం పాటించాలన్నారు. అంతేకాదు.. మీ ఆహారం పోషకాలతో నిండి ఉందని నిర్ధారించుకోవాలని అన్నారు. వీటితోపాటు ఆరోగ్యకరమైన ఆహారం బరువు పెరగకుండా నిరోధించడానికి కూడా సహాయపడుతుందని అన్నారు. అయితే గర్భం ధరించే ముందు ఊబకాయం కరిగించడానికి ప్రయత్నించాలని అన్నారు. ఇక ఊబకాయం కూడా వంధ్యత్వానికి ఒక కారణం అని చెప్పాలి. అయితే చాలా తక్కువ బరువు ఉన్నవారు బరువు పెరగాలని చెబుతున్నారు. ఇక ఆరోగ్యకరమైన బిడ్డను పొందడానికి సమతుల్య శరీరధర్మం మీకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## ధమ్మ పథం: నాలుగు భయాలు



ఆ రోజుల్లో కొందరు గృహస్తులు భిక్షువుల్ని చూసి, వారికి లభిస్తున్న గౌరవాన్ని చూసి, తామూ భిక్షువులుగా మారేవారు. కానీ అక్కడి క్రమశిక్షణ నియమావళి, నైతిక జీవనంలో ఇమడలేక, మోహాన్ని, రాగాన్నీ వదిలించుకోలేక తిరిగి భిక్షుజీవనాన్ని వదిలి పెట్టేవారు. ఇలాంటివారి గురించి బుద్ధుడు చెప్పిన గొప్ప సందేశం ఇది. నీటిలో దిగేవాడికి నాలుగు భయాలు ఉంటాయి. మొదటిది, తరంగ భయం. తరంగం మనిషిని వెనక్కి పడేస్తుంది. ముందుకు పోనీయదు. అలాగే మనస్సులోని అహంకారం కూడా అలాగే వెనక్కి పడదోస్తుంది. ఇతను నాకు చెప్పేవాడు. నాకంటే వయస్సులో చిన్నవాడు. నాకంటే వెనుక వచ్చినవాడు అనే అకుశల భావన అహంకారాన్ని ప్రేరేపించి జలతరంగంలా మనిషిని వెనక్కి నెట్టేస్తుంది. అలాగే.... నీటిలో ఉండే మొసళ్ళ భయం. ఇది చాపల్యానికి చెందిన అకుశల కర్మ. నీటిలో కనిపించని మొసలి వచ్చి, వడిసి పట్టి లోనికి లాగేస్తుంది. ఈ చాపల్యం కూడా అలాగే లాగేస్తుంది.

అంతకుముందు తిన్నది ఇప్పుడు తినకూడదు. తాగింది తాగకూడదు. కానీ ఆ రుచి చపలత మనిషిని మొసలి పట్టు పట్టి వెనక్కి లాగేస్తుంది. అందుకే ఇది మకర భయం. ఇక మూడోభయం సుడిగుండ భయం. సుడిగుండం వేగంగా తనలోకి లాక్కు పోయి, గిరగిరా తిప్పేసి ముంచేస్తుంది. అలాగే గతంలో అనుభవించిన విలాసవంతమైన జీవితం తాలూకు సౌకర్యాలన్నీ మనల్ని సుడిగుండంలా చుట్టుముడతాయి. నాలుగో భయం సొరచేప భయం. మనిషిని పట్టి కత్తిరించి సొరచేప ఎలా మింగేస్తుందో కామం కూడా అలాగే మింగేస్తుంది. అలంకరణలు, అందచందాలను చూసి అదుపు తప్పిన భిక్షువు చివరికి ఎందుకూ కొరగాకుండా పోతాడు. ఈ కామరాగాన్ని అదుపుచేయని వ్యక్తి కూడా మింగివేయబడతాడు. అంటే పూర్తిగా ఉనికినే కోల్పోతాడు. ఆదర్శ మార్గంతో నడిచే వ్యక్తికి అపాయాన్ని కలిగిస్తాయి నాలుగు భయాలు. అందుకే ఈ నాలుగింటి పట్ల భయంతో ఉండాలి. వాటికి చిక్కుపడకుండా ఉండాలి. అందుకు జాగరూకత కలిగి ఉండాలి. అప్పుడు ఆ వ్యక్తి చిరకీర్తిని పొందుతాడు. పరిపూర్ణుడవుతాడు. చివరికంటూ ఆదర్శమూర్తిగా మిగులుతాడు. ధార్మికుడు తప్పనిసరిగా తన జీవితంలో ఊహించుకోవాల్సిన నాలుగు భయాలు ఇవి. వీటిని జయించినవాడు అసలైన యోధుడు. తనను తాను జయించుకున్న జితేంద్రియుడు.

## కెమికల్ ఫ్రీ ప్రపంచం కోసం ఫార్మా ఫీల్డ్ వదిలేశా



తేజ శ్రీ చదువుల్లో టాపర్.. ఆటల్లో నంబర్‌వన్.. సోషల్ యాక్టివిస్ట్ కూడా.. సేవలోనూ ముందుంటుంది. ఈ కరోనా కష్టకాలంలో ఎంతోమందికి సాయం చేస్తోంది. పేదవాళ్లకు మూడపూట్ల తిండి పెడుతుంది. ఈ సాయం చేసే గుణం నాన్న నుంచే వచ్చింది. వీలైనంత ఎక్కువమందికి సాయం చేయడమే నా లక్ష్యం అంటోంది. మా సొంతఊరు వికారాబాద్ జిల్లాలోని పూడూరు. నా చదువంతా అక్కడే సాగింది. చదువుతో పాటు, స్పోర్ట్స్‌లోనూ ముందుండేదాన్ని. నేషనల్ లెవల్‌లో కూడా చాలా పతకాలు గెలిచా. హైదరాబాద్ నైపర్‌లో ఫార్మా ఎంబీఏ పూర్తిచేసి ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరా. స్కూలు, కాలేజీలో చదువుతున్నప్పుడే ఎన్జీవోలతో కలిసి పనిచేశా. స్లమ్స్‌లోని పిల్లలకు క్లాసులు చెప్పేదాన్ని. వాళ్లు ఉంటున్న ఏరియాల్లో ఫ్యాక్టరీల నుంచి వస్తున్న కెమికల్స్ వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థమైంది. కెమికల్ ఫ్రీ ప్రపంచంలో ఉండాలనే ఉద్దేశంతో ఫార్మా ఫీల్డ్ వదిలేశా. పదిమందికి సాయం చేయాలనుకుని ముందుకు వెళ్తున్నా. ఇప్పుడు ఎల్‌ఎల్‌ఎమ్ చదువుతున్నా.

నాన్న వెంకటరెడ్డి రైతు. చాలా కష్టపడి మమ్మల్ని చదివించాడు. ఎవరైనా కష్టం అని ఇంటికొస్తే ఎంతో కొంత ఇచ్చి పంపేవాళ్లు. అలా ఆయన నుంచి నాకు అలవాటైందే హెల్పింగ్ నేచర్. కాలేజీలో చేరిన తర్వాత 'యూత్ ఫర్ సేవ', 'సేవా భారతి' లాంటి ఎన్జీవోలతో కలిసి పనిచేశా. పొద్దున గ్రౌండ్‌కు వెళ్లి.. అక్కడ నుంచి కాలేజీకి.. అదయ్యాక స్లమ్స్‌లో పిల్లలకు పాఠాలు చెప్పేందుకు వెళ్లేదాన్ని. ప్యాండెమిక్ వల్ల ఇబ్బందులు పడుతున్న కూలీలను చూసి మనసు చలించి పోయింది. వాళ్లకోసం ఏదైనా చేయాలనిపించింది. ఫండ్స్ రైజ్ చేసి హాస్పిటల్స్, హోం ఐసోలేషన్‌లో ఉన్న 10 వేల మందికి ఫుడ్ అందించా. బసవతారకం, నిమ్స్? తదితర హాస్పిటల్స్‌లో పేషెంట్లకు ఇమ్యూనిటీ బూస్టింగ్ ఫ్రూట్స్ లాంటివి అందించాం. ప్రైవేట్ స్కూల్ టీచర్లకు, వలస కూలీలకు సరుకులిచ్చాం. భోజనం పెట్టాం.

ఈ మధ్యే 'యువర్ సిస్టర్స్' పేరుతో ఒక గ్రూప్ మొదలుపెట్టాం. దాని ద్వారా ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు హెల్ప్ చేస్తున్నాం. చాలామందికి ఫ్రీ లీగల్ ఎయిడ్ కూడా ఇచ్చాం. తమ కష్టాలు, బాధలు, డిప్రెషన్ ఎవరికి చెప్పుకోవాలో తెలీక చాలామంది ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వాళ్లకు మా గ్రూప్ నుంచి సాయం చేస్తున్నాం. కొంతమంది మహిళలు తమ కాళ్లపైన నిలబడేందుకు హెల్ప్? చేశాం. కుట్టుమిషన్ల లాంటివి అందించాం. ఆపదలో ఉన్నవాళ్లకి నా పరిధిలో ఏదో ఒక సాయం చేయాలనేదే నా లక్ష్యం.

బీ ఫార్మసీ చేసేటప్పుడే కెమికల్స్ వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ అర్థమయ్యాయి. కెమికల్స్‌కు దూరంగా ఉండాలనుకుని ఆ ఫీల్డ్ వదిలేశా. అప్పుడు చాలామంది 'పిచ్చి పని చేస్తున్నావు. డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి. ఉద్యోగం మానకు' అని చెప్పారు. కానీ, ఆ టైంలో నాన్న నాకు సపోర్ట్‌గా ఉన్నారు. అప్పుడే ఫ్రెండ్స్‌తో కలిసి 'కావ్య నేచురల్స్' అనే ఒక సంస్థను స్టార్ట్ చేశా. దాని నుంచి పూర్తిగా కెమికల్ ఫ్రీ ఫుడ్ ఇస్తున్నాం. ఊళ్లు తిరిగి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆర్గానిక్ ఫామింగ్ చేస్తున్న రైతుల దగ్గర నుంచి నేరుగా పంట కొనుగోలు చేస్తున్నాం. మాతో పాటు పనిచేసే రైతులకు ఇన్సూరెన్స్, వాళ్ల పిల్లల చదువులకు సాయం చేయాలనేది నా లక్ష్యం. ఎందుకంటే రైతు కష్టమేంటో నాకు తెలుసు. వాళు పడే ఇబ్బందులు కళ్లారా చూశా. కరోనా టైంలో పేషెంట్లకు పంచిన ఫ్రూట్స్? కూడా ఆర్గానిక్‌గా పండించినవే. పైగా ఫుడ్ డిస్ట్రిబ్యూషన్‌లో ప్లాస్టిక్‌ను అస్సలు వాడలేదు. పర్యావరణంపై ఉన్న ప్రేమతో ఎన్విరాన్మెంటలిస్ట్ పురుషోత్తమరెడ్డితో కలిసి పనిచేస్తున్నా అంటోంది తేజ శ్రీ.

# సినిమా



## హీరో సుహాస్ ‘ఓ భామ అయ్యో రామ’ ట్రైలర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘ఓ భామ అయ్యో రామ’. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ” ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించాడు. ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు. రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు

## మళ్లీ వాయిదా పడిన అనుష్క ‘ఘాటీ’.. ప్రకటించిన మేకర్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ‘ఘాటీ’ మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమా అనేది ఒక జీవనది లాంటిది. కొన్నిసార్లు ఉరకలు వేస్తుంది.. కొన్నిసార్లు లోతు పెంచుకోవడం కోసం ఆగుతుంది. ఘాటీ కేవలం ఒక సినిమా కాదు. అది పర్వతల ప్రతిధ్వనులు, అడవి గాలి, ప్రకృతి నుంచి చెక్కబడిన అద్భుతమైన కథ. ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా మారడం కోసం, సినిమాను వాయిదా వేయాలని మేము నిర్ణయించుకున్నాము. సినిమాపై మీకున్న ప్రేమకు, మీ సహనానికి మా కృతజ్ఞతలు. అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చిన తర్వాతే సినిమాను విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నాము అంటూ టీమ్ ప్రకటించింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.





## శేఖర్ కమ్ముల ఫిమేల్ ఓరియంటెడ్ మూవీ.. పవర్‌ఫుల్ పాత్రలో సమంత!


“శేఖర్ కమ్ములతో సినిమా చేయాలని ఉంది. హీరోయిన్లకు ఆయన మంచి పాత్రలు రాస్తారు” అన్నట్లుగా ఓ సందర్భంలో సమంత పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల నాగార్జున-ధనుష్‌లతో ‘కుబేర’ వంటి హిట్ మూవీ ఇచ్చిన శేఖర్ కమ్ముల తదుపరి ఒక ఫిమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒక బలమైన అంశం చుట్టూ తిరిగే ఈ చిత్రంలో కథానాయిక పాత్ర చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుందట. ఇదిలా ఉంటే నాని హీరోగా శేఖర్ కమ్ముల ఓ సినిమా చేయనున్నారనే వార్త వచ్చిన విషయం తెలిసిందే. “ఈ సినిమాకి సంబంధించిన చర్చ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాక ఈ సినిమా గురించిన వివరాలను షేర్ చేస్తాను” అని ఆ మధ్య శేఖర్ కమ్ముల స్పష్టం చేశారు. ఈలోపు సమంతతో ఆయన సినిమా చేయనున్నారనే వార్త తెరపైకి వచ్చింది. మరి... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నెక్ట్స్ రానున్న సినిమా ఏంటి? అది హీరో ఓరియంటెడ్ మూవీనా? లేక హీరోయిన్ ఓరియంటెడా? ఎవరు నటిస్తారు? అనేది తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

## నా పెళ్లి గురించి మీకెందుకు: రెజీనా



ఈ తరం అమ్మాయిలు పెళ్లి కంటే కెరీర్‌పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారన్నది కాదనలేని విషయం. ఇంతకు ముందు 16, 18 ఏళ్లకే అమ్మాయిలను పెళ్లీడుకొచ్చారనే వారు. ఇప్పుడు అంతా మారిపోయింది. 21 ఏళ్లు దాటిన తరువాతనే పెళ్లిపై ఆసక్తి చూపుతున్నారు. అయితే సినిమా రంగంలో అయితే 35 దాటిపోతోంది. చాలా మంది హీరోయిన్లు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌గానే ఉంటున్నారు. అలాంటి వారిలో నటి రెజీనా ఒకరు. ఈమె బహుభాషా నటి. తమిళం, తెలుగు, కన్నడం భాషల్లో కథానాయకిగా నటించి పాపులర్ అయ్యారు. ముఖ్యంగా తమిళంలో 2005లో విడుదలైన కండనాళ్ మొదల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత నటించిన అసుర చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టినా, శివకార్తికేయన్‌కు జంటగా నటించిన కేడీబిల్లా కిల్లాడి రంగా చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తెలుగు, కన్నడం భాషల్లోనూ పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. దీంతో ప్రత్యేక పాటల్లో నటించడంతోపాటు ప్రతినాయకి పాత్రల్లో నటించడానికి సై అన్నారు. అదే సమయంలో వెబ్ సిరీస్‌లోనూ నటించడం ప్రారంభించారు. ఇలా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న రెజీనా చాలా బోల్డ్ నటి అనే ముద్ర వేసుకున్నారు. అందాలారబోతకు నో చెప్పని ఈ భామ వయసు 34 ఏళ్లు. ఈమె తమిళంలో చివరిగా నటించిన చిత్రం విడాముయర్చి. అందులో నెగిటీవ్ పాత్రలో నటించారు. కాగా ఇటీవల ఒక భేటీలో 34 ఏళ్లు వచ్చాయి. పెళ్లెప్పుడు చేసుకుంటారన్న ప్రశ్నకు ముక్కు సూటిగా బదులిచ్చిన రెజీనా పెళ్లెప్పుడు చేసుకుంటావని తన తల్లే అడగదని, మీరెందుకు అడుగుతున్నారు? మీకెందుకు అంత అక్కర అని చెప్పింది. అంతే కాకుండా తనతో ఎవరైనా సంబంధం పెట్టుకుంటే వారికే కష్టం అనీ, అందుకే ఫ్రెండ్‌షిపే బెటర్ ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో నెటిజన్లు ఈ అమ్మడిపై రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు. అసలు జీవితంలో పెళ్లి చేసుకుంటారా? లేక అవివాహితగానే ఉండిపోతారా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## హరిహర వీరమల్లు మూవీ థియేటర్‌లో అతడు రీరిలీజ్ ట్రైలర్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే వస్తుందంటే ఎలాంటి హంగామా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారం ముందు నుండే అభిమానులు ఏర్పాట్లలో ఉంటారు. ఈ సారి మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా మహేష్ బాబు నటించిన అతడు చిత్రం విడుదల చేయబోతున్నారు. ఆగస్టు 9 సూపర్ స్టార్ బర్త్ డే కావడంతో అభిమానులకు ఈ సినిమాతో మంచి వినోదం పంచేందుకు సిద్ధమయ్యారు. అయితే చిత్ర 4%ఖ% ట్రైలర్‌ని హరిహర వీరమల్లు మూవీ ఇంటర్వెల్ సమయంలో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఇద్దరు హీరోల అభిమానులకి పసందైన వినోదం అందనుంది. కాగా, హరిహర వీరమల్లు చిత్రం జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న విషయం విదితమే. మరోవైపు మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తమ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ కూడా విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ గ్లింప్స్ విడుదలైతే, అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. తొలిసారి మహేష్ బాబు పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే మూవీకి సంబంధించి రెండు షెడ్యూల్స్ పూర్తి చేశారు. త్వరలో చిత్ర బృందం కెన్యా షెడ్యూల్ ప్లాన్ చేసింది. ఈ షెడ్యూల్‌లో ప్రియాంక చోప్రా, మహేష్ బాబుతో పాటు ఇతర కీలక నటులపై సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అయితే మహేష్ బాబు పుట్టిన రోజు సెలెబ్రేషన్లు ఈ సారి ప్రత్యేకమైన రీతిలో జరుగనున్నాయి, దానికి తోడు మైత్రీ మూవీ మేకర్స్, ఇతర సినీ ప్రొడక్షన్ హౌజెస్ కూడా తమ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నాయి. దాంతో ఫ్యాన్స్ అంతా మహేష్ బాబు అభిమానులు ఆగస్ట్ 9 ఎప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులని పలకరించారు. ఈ చిత్రం ఓ మోస్తరు విజయం సాధించింది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా రాజమౌళి ప్రాజెక్ట్‌పైనే హోప్స్ పెట్టుకున్నారు. ఈ చిత్రంతో మహేష్ ఇమేజ్ హాలీవుడ్ స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నారు.

# 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు



**ముంబయి:** విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. నేడు ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి





**ఇంటర్నెట్ డెస్క్:** మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

**నవ భారత్‌కు ఆకాశమూ హద్దు కాదు**

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# విపత్తు మిగిల్చిన విషాదం..!
# పాపం అనాథగా ఆ చిట్టితల్లి..



ప్రకృతి వైపరీత్యాలు ఎవ్వరికి ఎలాంటి విషాదాన్ని ఇస్తుందో చెప్పలేం. అమాంతం ఉప్పెనలా విరుచుకపడే ఆ విలయం మిగిల్చే బాధ మాటలకందనిది. అందుకు సంబంధించి ఎన్నో ఉదంతాలను చూశాం. అలానే ఇటీవల కురిసిన భారీ వర్షాలు హిమచల్ ప్రదేశాన్ని ఎంతలా అతలా కుతలం చేశాయో తెలిసిందే. అయితే దాని కారణంగా అనాథగా మారిన ఓ చిట్టితల్లి ఉదంతం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఆ చిన్నారి ఎలా బతికి బట్టగట్టకలిగిందంటే.. అసలేం జరిగిందంటే..ఎడతెరపిలేని వర్షాలకు వరదలు సంభవించి హిమచల్‌ప్రదేశ్ అతలాకుతలమైన సంగతి తెలిసింది. ఈ ప్రకృతి వైరిత్యం కారణంగా భారీగా ఆస్తి, జన నష్టం జరిగింది. అయితే ఈ దుర్ఘటనలో హిమచల్ ప్రదేశ్‌లోని సిరాజ్ అనే ప్రాంతంలో ఓ కుటుంబం మొత్తం ఈ విపత్తుకు బలైపోయింది. ఆ కుటుంబానికి చెందిన 11 నెలల కూతురు ఒక్కత్తే బతికి బట్టగట్టగలిగింది. ఈ విపత్తు కారణంగా ఒరిగిపోయిన చెట్లు, భవనాల శిథిలాలను తొలగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి ఆ చిన్నారి లభించడం విశేషం. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వచ్చిన వరదలకు ఆ చిన్నారి ఇల్లు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఘటనలో ఆమె తల్లి, తండ్రి, నానమ్మ చనిపోగా, ఆ చిన్నారి ఒక్కత్తే అనాథగా మిగిలిపోయింది. ఇవేమి ఆ చిన్నారికి తెలియక అమాయకంగా అందరిని చూస్తున్న తీరు అందరిని కలచివేస్తోంది. శిథిలంగా మారిన ఆ ఇల్లు పర్వాడ గ్రామానికి చెందని రమేష్ ఇల్లుగా గుర్తించారు. ఆ ఇల్లు డ్రెయిన్ సమీపంలో ఉండటంతో, జూన్ 30న కురిసిన వర్షాలకు నీటి ఉధృతి ఎక్కువై కొట్టుకుపోయింది.

అయితే దీనిని ముందుగానే గమనించి రమేష్ కూతురిని ఇంటిలోపల పడుకోబెట్టి, తన భార్య తల్లితో కలిసి ఇంటి వెనకకు వెళ్లాడు. అంతే ఆ వరద ప్రవాహంలో ముగ్గురు కొట్టుకుపోయారు. ఐతే చిన్నారి ఇంటిలోనే ఉండటంతో సురక్షితంగా శిథిలాల కింద బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ ఉందని చెబుతున్నారు అధికారులు. ఆ చిన్నారి పేరు నిఖితగా గుర్తించారు. అయితే రెస్క్యూ సిబ్బంది ఆ చిన్నారి తండ్రి మృతదేహాన్ని వెలికితీశారు కానీ తల్లి, భార్య మృతదేహాలు మాత్రం కానరాలేదు. అందుకోసం ముమ్మరంగా గాలించేందుకు రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగినట్లు వెల్లడించారు అధికారులు. ప్రస్తుతం ఆ చిన్నారి మేనత్త తారాదేవి సంరక్షణలో ఉన్నట్లు తెలిపారు. ఈ హృదయవిదారక ఘటన గురించి నెట్టింట వైరల్ అవ్వడంతో ఆ చిన్నారిని దత్తత తీసుకుంటామంటూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున అభ్యర్థనలు రావడం విశేషం. విత్తుల సహాయ నిర్వహణ అధికారి స్మృతికా నేగి ఆ చిన్నారి నికితా బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ చిన్నారి తన మేనత్త పర్యవేక్షణలో ఉందని తెలిపారు. కాగా, ఈ హిమచల్‌ప్రదేశ్ వర్ష బీభత్సానికి సుమారు 700 కోట్ల మేర ఆస్తి నష్టం తోపాటు 69 మంది దాక మృత్యువాత పడ్డారు.

## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు



ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..


**ఇందిర హయాంలోనే..**

ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లో స్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు. ఫిబ్రవరి 8వ తేదీ, 1968న భారత హైకమిషనర్ మునీలాల్ ఈ కుర్చీని అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు ఇది దోహదపడింది. అలాంటి కుర్చీని, ట్రినిడాడ్‌తో భారత్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తాజాగా ఎమోషనల్ అయ్యారు మోదీ.

**180 ఏళ్ల కిందే..**

ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 180 ఏళ్ల కిందే భారతీయులు వచ్చారని ప్రధాని మోదీ తెలిపారు. సుదూర ప్రయాణాలు చేస్తూ, సముద్రాలు దాటి ఇండియన్స్ ఇక్కడికి చేరుకున్నారని చెప్పుకొచ్చారు. కరీబియన్ నేలతో తమకు గట్టి అనుబంధం ఏర్పడిందని, ఇక్కడివారితో భారతీయులు చాలా బాగా కలసిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల దగ్గర నుంచి కవిత్వం, క్రికెట్, వ్యాపారం వరకు.. ప్రతి విభాగంలో భారతీయులు భాగస్వాములు అవుతూ కీలకపాత్ర పోషిస్తున్నారని మెచ్చుకున్నారు మోదీ.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది



**ఇంటర్నెట్ డెస్క్:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30-40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు
## పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



ఇంటర్నెట్‌డెస్క్: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. యుద్ధంలో రష్యా ఓడితే అమెరికా మాపై దృష్టి పెడుతుంది: చైనా భయాన్ని నిక్కచ్చిగా చెప్పేసిన విదేశాంగ మంత్రి

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.